సూర్య దినపత్రిక
సూర్య
17 వ వసంతంలోకి
వైయస్సార్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా
గురువారం 26 అక్టోబర్ 2023 : పేజీలు 10

# జగనన్న ఆరోగ్య సురక్షలో రెఫెరల్స్‌మీద దృష్టి సారించాలి

**- కలెక్టర్ గిరీష పిఎస్**



**అన్నమయ్య బ్యూరో, మేజర్ న్యూస్:**జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఆరోగ్యశ్రీ, జిజిహెచ్, తదితర వాటికి వైద్యులు చేసిన రెఫెరల్స్ మీద దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు మెడికల్ ఆఫీసర్స్, మండల స్పెషల్ ఆఫీసర్లు, ఎంపీడీవోలు, తదితర అధికారులతో జగనన్న ఆరోగ్య సురక్ష, గ్రాస్ ఎన్రోల్మెంట్ రేషియో తదితర అంశాలపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ మాట్లాడుతూ.... జిల్లాలో ఇప్పటివరకు 2941 పేషంట్లను జి జి హెచ్ తదితర వాటికి రెఫెరల్స్ పంపినట్టుగా తెలుస్తోందని, వారందరినీ ఏఎన్ఎం లకు మ్యాప్ చేయాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రులలో మంచి వైద్యులు ఉంటే రెఫెరల్స్ అవసరం లేదని తెలిపారు. జిల్లాలో చాలామంది ఆరోగ్యశ్రీ ఆప్ డౌన్లోడ్ చేసుకున్నారని అయితే వాటిలో లాగిన్

మిగతా 2లో

# అక్రమ మద్యం, నాటుసారా నిర్మూలనకు కృషి చేయండి

**-జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్**



**అన్నమయ్య బ్యూరో, మేజర్ న్యూస్:** జిల్లాలో అక్రమ మద్యం నాటు సారా నిర్మూలనకు సమన్వయంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం రాయచోటి కలెక్టరేట్లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ మరియు ఎక్సైజ్ శాఖ అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో గవర్నమెంట్ రిటైల్ ఔట్లెట్ షాపులు ఎన్ని, ఎన్ని బార్లు ఉన్నాయి, వాటి ద్వారా గత సంవత్సరం ఈ సంవత్సరం ఎంత రెవిన్యూ వస్తోంది తదితర విషయాలపై కలెక్టర్ అధికారులను వివరాలను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో 109

మిగతా 2లో

# జిల్లాలో కరవు ఛాయలు



**-ఎండుతున్న పంటలు**
**-నీరులేక అడుగంటిన చెరువులు కుంటలు**

**అన్నమయ్య బ్యూరో, మేజర్ న్యూస్:**అన్నమయ్య జిల్లాలో ఈ ఏడాది వర్షాలు కురవకపోవడంతో వరుణ కరుణించవా అంటూ రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వరునుడు పైనే ఆశలు పెట్టుకుని తాము వ్యవసాయం చేసుకుంటే వరుణుడు కరుణించకపోతే తమ పరిస్థితి ఏంటి అంటూ వర్షాధార రైతులు తీవ్ర ఆవే దన వ్యక్తం చేస్తున్నారు. బోరు బోరుబావుల కింద సాగుచేసిన అన్నదాతలు తమ బోర్లు ఎండిపోతున్నాయని రోదిస్తున్నారు. చలికాలం లో మండే ఎండలు చూస్తుంటే ఎండా కాలం లాగా ఉందని అంటున్నారు. చెరువులు కుంటల లో నీరు చుక్క కూడా లేకుండా అట్టడుగుకు పోయి పిచ్చి మొక్కలతో దర్శనమిస్తున్నాయి జిల్లాలో కరువు భయం అన్నమయ్య జిల్లాలో ఆరు నియోజక వర్గాలలో నీ పలు మండలాల్లో ఈ ఏడు కరువు భయం వెంటాడుతోంది. వర్షాలు రాక పోతే తమ జీవనం తమ పిల్లల విద్యాభ్యాసం ఎలా కొనసాగాలి అంటూ రోదిస్తున్నారు సాధారణంగా ఈ సమయానికి వర్షాలు కురిసి వంకలు వాగులు పొరలి పొంగేవి. చెరువుల్లోకి నీరు చేరేది. రైతులు వ్యవసాయ పనుల్లో బిజీ బిజీగా ఉండేవారు. కానీ ఇప్పుడు అవి ఏమీ కనిపించడం లేదు. సాగుచేసిన. వేరుశనగ వరి పొద్దు తిరుగుడు తో పాటు మామిడి తోటలు సైతం ఎండిపోతుండగా కరెంటు మోటార్లు ఉన్న రైతులు కావలి కాచి మోటార్లు వేసుకొని పంటలను దక్కించుకునే ప్రయత్నం చేస్తున్నారు. ప్రధానంగా అరటి బొప్పాయి రైతులు తీవ్ర వర్షాభావంతో ఆందోళన చెందుతున్నారు. ఈనెల ఆఖరిలోగా వర్షాలు కురవకపోతే అప్పుడు కరోనాతో ఇబ్బంది పడడమే కాకుండా ఆర్థికంగా ఎంతో సంక్షోభాన్ని ఎదుర్కొన్నామని ఇదే పరిస్థితి వర్షాలు రాకపోతే మరింత ఎక్కువగా కరువు చూడాల్సిన పరిస్థితి నెలకొందని రైతులు చెబుతున్నారు.



## ఆగిఉన్న టిప్పర్‌ను ఢీకొన్న ద్విచక్ర వాహనం..

# ఇద్దరు యువకులు మృతి

**రాజుపాళెం మేజర్ న్యూస్:** గోపవరం- కొర్రపాడు గ్రామాల మధ్య రోడ్డుపై ఆగి ఉన్న మట్టి టిప్పర్‌ను ప్రమాదవశాత్తు మోటార్ సైకిల్ ఢీకొన్న సంఘటనలో ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందారు బుధవారం సాయంత్రం చీకటి పడిన తర్వాత మండల కేంద్రమైన రాజుపాళెం గ్రామానికి చెందిన నంద్యాల మస్తాన్ రెడ్డి(19 )బంగ్లా అల్తాఫ్(18) అనే ఇద్దరు యువకులు సొంత పనిమీద ప్రొద్దుటూరు పట్టణానికి ద్విచక్ర వాహనంలో వెళుతుండగా రోడ్డుపై ఆగి ఉన్న మట్టి టిప్పర్ ను ప్రమాదవశాత్తు

మిగతా 2లో



# నవంబర్ 25 నుండి పెద్ద దర్గా ఉరుసు

**-ఉరుసు మహోత్సవాలను.. విజయవంతం చేయాలి**
**-రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ బాషా, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు**

**కడప మేజర్ న్యూస్ :** ఉరుసు మహోత్సవ బ్యానర్ ఆవిష్కరణలిలి వచ్చే నవంబర్ నెల 25వ తేదీ నుండి నుండి డిసెంబర్ 1వ తేదీ వరకు జరుగనున్న "అమీన్ పీర్ దర్గా" ఉరుసు ఉత్సవాలను కులమతాలకు అతీతంగా మతసామరస్యంతో కలిసికట్టుగా నిర్వహించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ బాషా, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు సంయుక్తంగా పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక అమీన్ పీర్ దర్గా లోని ముషాయిరా హాల్ నందు అమీన్ పీర్‌దర్గా ఉత్సవాల నిర్వహణ, ముందస్తు ఏర్పాట్లపై.. అమీన్ పీర్ దర్గా పీఠాధిపతి జనాబ్ ఆరిఫ్ ఉల్లా హుసేని అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఉప ముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ బాషా, ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు, జిల్లా ఎస్పీ సిద్ధార్థ కౌశల్, జేసీ జి.గణేష్ కుమార్, నగర కమిషనర్ సూర్య సాయిప్రవీణ్ చంద్, శిక్షణా కలెక్టర్ మౌర్య భరద్వాజ్, కడప డిఆర్వో గంగాధర్ గౌడ్, ఆర్డీవో ధర్మచంద్రారెడ్డి, డిప్యూటీ కలెక్టర్ ప్రత్యూష, నగర కార్పొరేటర్లు, ఉరుసు ఉత్సవ కమిటీ సభ్యులు, సంబందిత శాఖల జిల్లా అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి అంజాద్ బాషా



మాట్లాడుతూ శతాబ్దాల నాటి చరిత్ర కలిగిన ప్రఖ్యాత అమీన్ పీర్ దర్గా ఉత్సవాలను మత సామరస్యాన్ని ప్రతిబింబించేలా ఉరుసు ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని కోరారు. ముందస్తు ప్రణాళికతో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతోందన్నారు. అందుకోసం అమీన్ పీర్ దర్గా (పెద్ద దర్గా) కమిటీ సభ్యులు, జిల్లా యంత్రాంగం అధికారులు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధుల సమన్వయంతో ఉత్సవాలను విజయవంతం చేయాలన్నారు. కలెక్టర్ వి.విజయరామరాజు మాట్లాడుతూ "మన కడపలో మన పండుగ"గా భావించే కడప అమీన్ పీర్ దర్గా ఉత్సవాలను అందరూ కలసి కట్టుగా పనిచేసి విజయవంతం చేయాలని అధికారులు,

మిగతా 2లో

## టీటీడీ బోర్డు మెంబరును సత్కరించిన ఎమ్మెల్యే



**రైల్వే కోడూరు మేజర్ న్యూస్:** కడప జిల్లా కుచెందిన మాసీమ బాబును,టీటీడీ బోర్డు సభ్యులుగా నియమితులైన సందర్భంగా బుధవారం రైల్వే కోడూరు వైఎస్ఆర్సీపీ కార్యాలయంలో ప్రభుత్వ విప్, శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు శాలువా కప్పి, పూలమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు కొల్లం గంగిరెడ్డి, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పంజం సుకుమార్ రెడ్డి, వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి, ఏపీ టీడీపీ డైరెక్టర్ సాయి కిషోర్ రెడ్డి, చెవ్వ శ్రీనివాసులు రెడ్డి వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## డిసెంబర్ 15 నాటికి జిల్లాలో ఇంటింటికి వందశాతం కొళాయి కనెక్షన్లు ఇవ్వాలి

### -జిల్లా కలెక్టర్ గిరీష పి.ఎస్



**అన్నమయ్య బ్యూరో, మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జల్ జీవన్ మిషన్ పథకం అమలులో భాగంగా డిసెంబర్ 15 నాటికి జిల్లాలో ఇంటింటికి వందశాతం కొళాయి కనెక్షన్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ ఆర్డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. బుధవారం రాయిచోటి కలెక్టరేట్లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జల్జీవన్ మిషన్ పథకం అమలుపై ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో సమావేశం నిర్వహించారు. పథకం అమలులో భాగంగా టెండర్ల దశ మరియు సాధించిన ప్రగతి అంశాలపై ఇంజనీరింగ్ అధికారులతో చర్చించి పలు సూచనలు జారీ చేశారు. ప్రభుత్వం ఇచ్చిన లక్ష్యాలను బాధ్యతాయుతంగా పూర్తి చేయాలని తెలిపారు. పథకం అమలులో ఏవైనా సమస్యలు ఉంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి వెంటనే పరిష్కరించుకోవాలని ఆర్డబ్ల్యూఎస్ ఈఈ, డిఈ, ఏఈలకు సూచించారు. కేటగిరి వారిగా లక్ష్యాలను సాధించి అన్నమయ్య జిల్లాను అగ్ర పథాన నిలపాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ పివి ప్రసన్నకుమార్, ఈఈలు, డిఈలు, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

## సీడీపీవోలు బాధ్యతగా పని చేయాలి



**కడప బ్యూరో మేజర్ న్యూస్:** జిల్లా మహిళా శిశు సంక్షేమ సాధికారిత శాఖలు సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజులి జిల్లా మహిళా శిశు సంక్షేమ సాధికారిత (ఐసిడిఎస్)శాఖలో సీడీపీవోలు బాధ్యతగా, సేవా దృక్పథంతో పని చేసినప్పుడే.. ఆరోగ్యకరమైన సమాజాన్ని చూడగలమని జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు పేర్కొన్నారు. కలెక్టరేట్ లోని విసి హాలులో జిల్లా మహిళా శిశు సంక్షేమ సాధికారిత శాఖ (ఐసిడిఎస్) పిడి శ్రీలక్ష్మి, రాష్ట్ర.మహిళా కమిషన్ సభ్యురాలు గజ్జెల వెంకట లక్ష్మి లతో కలిసి జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు సీడీపీవోలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను పొందుతున్న ప్రతి లబ్దిదారు కుటుంబం కూడా అంగన్వాడీ సేవలను పొందేలా చర్యలు చేపట్టాలన్నారు. గర్భిణీలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఎప్పుడు ఎలాంటి వాక్సిన్ వేయించుకోవాలన్న విషయాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని అన్ని ప్రాజెక్టులకు చెందిన సీడీపీవోలు తదితరులు పాల్గొన్నారు.

## అత్యుత్తమ పనితీరు కనబరిచిన సిబ్బందికి "వీక్లీ బెస్ట్ పెర్ఫార్మన్స్ అవార్డు"

**కడప, మేజర్ న్యూస్:** కడప అక్టోబర్ 25: పోలీస్ సిబ్బందిని ప్రోత్సహించే క్రమంలో ఇటీవల జిల్లా ఎస్.పి సిద్దార్థ్ కౌశల్ ఐ.పి.ఎస్ అత్యుత్తమ పనితీరు కనబరచిన వారికి 'వీక్లీ బెస్ట్ పెర్ఫార్మన్స్ అవార్డు'ను అందచేస్తామని ప్రకటించారు. ఈ నేపథ్యంలో మొట్ట మొదటిసారిగా బుధవారం ముగ్గురు సిబ్బందిని ఎంపికచేసి అందచేసి బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నగదు రివార్డు, ప్రశంసా పత్రాలను అందచేసి ప్రత్యేకంగా అభినందించారు. ప్రొద్దుటూరు రూరల్ పరిధిలో ఎనిమిదేళ్ల క్రిందట జరిగిన హత్య కేసులో నాన్ బెయిలబుల్ వారంట్ ఉంటూ తప్పించుకు తిరుగుతున్న నిందితుణ్ణి శ్రమించి అరెస్టు చేశారు. ప్రొద్దుటూరు రూరల్ పోలీస్ స్టేషన్ కు చెందిన కానిస్టేబుళ్లు బి.శ్రీనివాస్ (పి.సి 2859), ఎన్.మధుసూదన్ రెడ్డి(పి.సి 2687)లను జిల్లా ఎస్.పి నగదు రివార్డు, ప్రశంసా పత్రం అందచేసి అభినందించారు. మోటార్ సైకిళ్ళ దొంగను పట్టుకోవడంలో కీలక పాత్ర పోషించిన చెన్నూరు కానిస్టేబుల్ బాషా చెన్నూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ ద్విచక్ర వాహనాల దొంగ నుండి 6 మోటార్ సైకిళ్ళు స్వాధీనం చేసుకుని నిందితుడిని అరెస్ట్ చేయడంలో కీలక పాత్ర పోషించిన ఎస్.కె బాషా (పి.సి2118)ను జిల్లా ఎస్.పి సిద్దార్థ్ కౌశల్ ఐ.పి.ఎస్ ప్రత్యేకంగా అభినందించారు. స్ఫూర్తిదాయకమైన సేవలు అందించి పోలీస్శాఖ ఔన్నత్యాన్ని పెంపొందించారని, ముమ్ముందు ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని జిల్లా ఎస్.పి సిద్దార్థ్ కౌశల్ ఐ.పి.ఎస్ ఆకాంక్షించారు.



## జగనన్న ఆరోగ్య సురక్షలో రెఫెరల్స్‌మీద దృష్టి సారించాలి



**(మొదటి పేజీ తరువాయి)** అవ్వలేదని, డౌన్లోడ్ చేసుకున్న వారందరూ లాగిన్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవోలను, మండల స్పెషల్ ఆఫీసర్లను ఆదేశించారు. అనంతరం గ్రాస్ ఎన్రోల్మెంట్ రేషియో మీద సమీక్షిస్తూ... వ్యాలిడేషన్ మీద దృష్టి సారించాలని, తప్పులు లేకుండా గ్రాస్ ఎన్రోల్మెంట్ రేషియో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డిఎంహెచ్ఓ కొండయ్య , మెడికల్ ఆఫీసర్లు, ఎంపీడీవోలు, మండల స్పెషల్ ఆఫీసర్లు, తదితరులు పాల్గొన్నారు

## ఇద్దరు యువకులు మృతి

**(మొదటి పేజీ తరువాయి)** ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ సంఘటనలో ఆ ఇద్దరుయువకులకు బలమైన గాయాలు తగలడంతో అక్కడికక్కడే మృతి చెందారు సంఘటన స్థలాన్ని ప్రొద్దుటూరు రూలర్ సిఐ రమణారెడ్డి రాజుపాళెం ఎస్ఐ రాజగోపాల్ పరిశీలించారు ఈ ప్రమాదానికి జరిగిన కారణాలను అడిగి తెలుసుకున్నారు మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రొద్దుటూరులోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు ఈ సంఘటనలో మృతి చెందిన యువకులు ఒకే గ్రామానికి చెందిన వారు కావడంతో రాజుపాళెంలో విషాదఛాయలు అలముకున్నాయి ఆ కుటుంబ సభ్యులు శోకసముద్రంలో మునిగిపోయారు.

## అక్రమ మద్యం, నాటుసారా నిర్మూలనకు కృషి చేయండి

**(మొదటి పేజీ తరువాయి)**గవర్నమెంట్ రిటైల్ అవుట్ లెట్ షాపులు ఉన్నాయని, మొత్తంగా 11 బార్లు ఉండగా ఇందులో ఒకటి టూరిజం ఫెసిలిటీ సెంటర్ బార్ ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు. జిల్లాలో రాజంపేట మరియు రైల్వే కోడూరులో రెండు వాకింగ్ మాల్స్ ఉన్నాయని తెలిపారు. 2022 సంవత్సరంతో పోలిస్తే ఈ ఏడాది మొదటి త్రైమాసికం ఏప్రిల్ నుంచి జూన్ వరకు 3.6శాతం, రెండవ త్రైమాసకం జూలై నుంచి సెప్టెంబర్ వరకు 1.24 శాతం అమ్మకాలు పెరిగినట్లు ఎక్సైజ్ శాఖ డిపి ఈవో షేక్ ఆయేషా బేగం కలెక్టరుకు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... జిల్లాలో ఉన్న 19 గవర్నమెంట్ రిటైల్ అవుట్ లెట్ షాపులలో సేల్స్ తక్కువగా ఉన్న షాపులను రివ్యూ చేసి ప్రభుత్వ ఆదాయం పెంచేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. అలాగే నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కరు, నాటు సారా నిర్మూలన కూడా అధికారులు ప్రత్యేక దృష్టి సాధించాలన్నారు. ఇందుకోసం స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ మరియు ఎక్సైజ్ శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. సమావేశంలో అడిషనల్ ఎస్పీ రాజ్ కమల్ మాట్లాడుతూ... అన్నమయ్య జిల్లాలో అక్రమ మద్యం, నాటు సారా నిర్మూలనకు ఎన్ఫోర్స్మెంట్ కృషి చేస్తున్నట్లు తెలిపారు. నాటు సారా తయారు చేస్తున్న వారిని గుర్తించి ఈ ఏడాది ఇప్పటివరకు 106 కేసులు నమోదు చేయగా 195 మందిని అరెస్ట్ చేశామని, అలాగే తనిఖీలు చేసి అక్రమ మద్యం కేసులలో 60 కేసులు రిజిస్టర్ చేయగా 19 మందిని బైండోవర్లు చేశామని, 68 మందిని అరెస్ట్ చేసినట్టు కలెక్టర్కు వివరించారు. జిల్లాలో మదనపల్లి, పిటిఎం, బి కొత్తకోట, రామసముద్రం తదితర కర్ణాటక సరిహద్దు ప్రాంతాలలో ప్రత్యేక దృష్టి సారించి గట్టి నిఘా పెట్టినట్లు వివరించారు. ఈ సమావేశంలో ఎస్సీబీ ఎక్సైజ్ సూపరింటెండెంట్ వి. శ్రీనివాసులు, ఎక్సైజ్ శాఖ ఇన్స్పెక్టర్లు చంద్రహాస్, మనోహర్, వాసుదేవచౌదరి, ఎస్ఈబి ఇన్స్పెక్టర్ నాగమనమ్మ తదితరులు పాల్గొన్నారు.



## నవంబర్ 25 నుండి పెద్ద దర్గా ఉరుసు

**(మొదటి పేజీ తరువాయి)**ప్రజా ప్రతినిధులను కోరారు. మళ్ళీ ఉరుసు మహోత్సవాలకు కొన్ని రోజుల ముందుగానే.. అన్నిరకాల ఉత్సవ ఏర్పాట్లను.. ఒక్కొశాఖ జిల్లా అధికారుల పర్యవేక్షణలో నిర్వహించడం జరుగుతుందన్నారు. పోలీస్ శాఖ కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లను చేయాలని ఎక్కడా ఎలాంటి సంఘటనలకు తావివ్వకుండా గట్టి భద్రతా సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలన్నారు. జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ మాట్లాడుతూ.. అమీన్ పీర్ దర్గా ఉత్సవాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రతా ఏర్పాట్లను చేయడం జరుగుతుందని, నిర్దేశించిన ప్రాంతాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. అదనపు భద్రతా సిబ్బందిని కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఊరుసు నిర్వహణా ఏర్పాట్లకు సంబంధించి జిల్లా అధికార యంత్రాంగం నుండి చేపట్టాల్సిన కార్యక్రమాలపై తయారు చేసిన ఎస్.ఓ.పి.ని పీఠాధిపతుల వారికి జిల్లా కలెక్టర్ సమర్పించారు.

ఈ కార్యక్రమంలో... దర్గా కమిటీ సభ్యులు తెదేపా నాయకులు గోవర్ధన్ రెడ్డి, హరిప్రసాద్, అమీర్ బాబు, వైసిపి నాయకులు సుభహాన్ బాషా, వైసిపి నాయకులు, వ్యాపారవేత్త అహ్మద్ బాషా, రాష్ట్ర వేర్ హౌస్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ కరీముల్లా, కడప మార్కెట్ యార్డు చైర్మన్ నాగయ్య, ఊరుసు ఉత్సవ నిర్వాహకులు, జిల్లా అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పీఠాధిపతుల శిష్య బృందం తదితరులు పాల్గొన్నారు.

## ఊరూరా జగనాసురదహనం.. బాబుతో నేను..



**కడప మేజర్ న్యూస్:** రాష్ట్రంలో గ్రామ గ్రామాన ప్రజలు జగనాసుర దహన కార్యక్రమాలు చేపట్టారని తెలుగుదేశంపార్టీ కడప నియోజకవర్గ మాజీ ఇంచార్జ్ విఎస్ అమీర్ బాబు కడప నగరంలోని 27 వ డివిజన్లో గౌస్ నగర్లోని విస్తృతంగా పర్యటన చేస్తూ ప్రజలకి చంద్రబాబు అక్రమ అరెస్ట్ పైన మరియు భవిష్యత్తుకి గ్యారెంటీ పథకాల గురించి ప్రజలకు వివరిస్తున్న తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులుతెలుగుదేశం పార్టీ కడప నియోజకవర్గం మాజీ ఇంచార్జ్ విఎస్ అమీర్ బాబు మాట్లాడుతూ... మే నెలలో జరిగిన మహానాడులో జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు పేదలకు ఆరు మేనిఫెస్టో పథకాలు అమలు చేయడం జరిగింది. అందులో ఒకటి ప్రతి ఇంటికి నాలుగు సిలిండర్లు, ప్రతి ఇంట్లో మహిళలు ఎంతమంది ఉన్నా కూడా 1500 రూపాయలు చొప్పున నెలకు ఆర్థికంగా తోడ్పడటానికి వాగ్దానం చేయడం జరిగింది, తర్వాత మహిళలు ఎక్కడైనా కూడా ఉచితంగా బస్సులో ప్రయాణించడానికి చంద్రబాబునాయుడు గారు హామీ ఇవ్వడం జరిగింది. విద్యార్థులకు నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి 3000 రూపాయలు ప్రతినెలా ఇవ్వడం జరిగింది, తల్లికి వందనం కింద ప్రతి కుటుంబంలో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి 15000 చొప్పున ఇవ్వడం జరుగుతుంది. ప్రతి ఇంటికి నల్ల తాగునీరు కొళాయిని ప్రతి ఇంటికి ఇస్తాను అని చెప్పేసి కూడా చెప్పడం జరిగింది. కార్యక్రమంలో కడప జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి ఆమూరి బాలదాసు, కడప నగర ఉపాధ్యక్షులు కొండా సుబ్బయ్య టిడిపి జిల్లా మాజీ ఉపాధ్యక్షులు ఏలియా, కడప నగర ఉపాధ్యక్షులు మరియు ప్రముఖ న్యాయవాది లింగాల శివ శంకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ వెంకటేష్, మాజీ వార్డు నెంబర్ జయరాం రెడ్డి, 38 డివిజన్ ఇన్చార్జి ఆదిల్, ఎజాస్ పాలకొండ స్వామి మాజీ చైర్మన్ ఓబుల్ రెడ్డి, మాజీ ఎంపి టీ సి పిచ్చయ్య, శివాలయం గుడి మాజీ చైర్మన్ కృష్ణారెడ్డి, మాజీ ఎంపీటీసీ బాబా ఫక్రుద్దీన్ పల్లె సుధాకర్ రెడ్డి, కొండయపల్లి నాగేంద్ర నాయుడు, 6 వ డివిజన్ సీనియర్ నాయకులు మామిళ్ళ శివ, ఉక్కయ్య పల్లె రాజన్న యాదవ్,రవిశంకర్ యాదవ్ ,బుడిగ జంగం కాలనీ రాజు, మైనార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాసర అలీ, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి కో వేలకుంట్ల శ్రీనివాసులు, మాజీ నగర మహిళా అధ్యక్షురాలు చిప్పగిరి మీనాక్షి, అరుణ, బీదోళ్ళ స్వర్ణలత, తాటిగిరి నిర్మల, 47వ డివిజన్ సీనియర్ నాయకులు సీరియల్ నాయకులు మురళీకృష్ణ యాదవ్ వీరభద్రయ్య, భవన కార్మిక నాయకుడు వెంకటయ్య, రాయల్ కరిముల్లా, మృత్యుంజయ కుంట రమేష్ బాబు.. గౌస్ నగర్ సైదువలిరు హమాను కోళ్ల బాబు నంద్యాల భాష పెయింటర్ టోపీ నిజాం ఖాజా పీర్ మహబూబ్ రామచంద్రయ్య కాసిం నజీర్ జిలాన్ తదితరులు పాల్గొన్నారు

# మేడిపల్లిలో ఘనంగా మారెమ్మ ఆలయం ప్రారంభోత్సవం

**- హాజరైన మాజీ ఎమ్మెల్యే షాజహాన్ బాషా,శ్రీరామ్ చినబాబు**

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** మదనపల్లి మండలం,చీకిలబైలు గ్రామ పంచాయతీ,మేడిపల్లి గ్రామంలో మారెమ్మ తల్లి ఆలయం ప్రారంభోత్సవం భక్తి శ్రద్దలతో జరిగింది.బుధవారం జరిగిన కార్యక్రమానికి శంకర్ నాయుడు,కృష్ణమనాయుడు ఆహ్వానం మేరకు పూజా కార్య క్రమానికి మాజీ శాసన సభ్యులు,తెలుగుదేశం నాయకులు షాజహాన్ బాషా,తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబులు ముఖ్య అతిథులుగా హాజరై,ఆలయాన్ని సందర్శించి అమ్మవారి కృపాకటాక్షానికి పాత్రులయ్యారు.ఆలయ నిర్వాహకులు అతిథులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ అమ్మ వారి చల్లనిచూపులతో ప్రజలు సుఖశాంతులతో,పాడి పంటలతో ఆరోగ్యంగా ఉండేలా ఆశీస్సులు ఉండాలని వేడుకొన్నారు.అంతకుముందు మేడిపల్లి గ్రామస్తులు వీరికి అపూర్వ స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో చీకలబైలు సర్పంచ్ మండ్యం ప్రభాకర్,నాదెళ్ల విద్యాసాగర్,సీనియర్ నాయకులు బాలు స్వామి,నవీన్ చౌదరి,నాగూర్ వలి,షంషీర్,హరి,లాల్ బాషా,వరుణ్,జబి,మోహన్ నాయుడు,శీన,శివ,శ్రీకాంత్,రాజన్న,బాలు మరియు పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## తవ్వేశారు వదిలేసారు



**పీలేరు మేజర్ న్యూస్:** పీలేరు మండలం దొడ్డిపల్లి గ్రామపంచాయతీ కొత్తపేట గ్రామంలో గత నెల 20వ తేదీన రోడ్డు మరమ్మత్తులు చేస్తామని కాలువలు మరమ్మతులు చేస్తామని నడిరోడ్డులో సిమెంట్ రోడ్డును పగలగొట్టి సిమెంటు పెచ్చులను రోడ్డుపై ఉంచేసి రాకపోకలకు ద్విచక్ర వాహనదారులకు, పాలచారులకు ఇబ్బందికరంగా మారింది. మరి ముఖ్యంగా చిన్నపిల్లలు వెళ్లాలంటే ఇబ్బందికరంగా మారింది. రోడ్డుకు ఒకవైపు గుడి ఉండడంతో గుడికి వెళ్లడానికి చాలా ఇబ్బందికరంగా మారిందని స్థానికులు తెలిపారు ఇకనైనా పై అధికారులు స్పందించి రోడ్డు మరమ్మత్తులు చేయించి వెంటనే పూర్తిచేయాలని స్థానికులు తెలిపారు. వివరణ కోరడానికి పంచాయతీ సెక్రెటరీ సిద్దయ్యను చరవాణి ద్వారా కోరగా నెల రోజులుగా సెలవులో ఉన్నారని తెలిపారు.

## యువకుల మధ్య ఘర్షణ-ఒకరు మృతి



**రైల్వే కోడూరు మేజర్ న్యూస్ :**రైల్వే కోడూరులో దారుణమైన సంఘటన చోటు చేసుకుంది.కోడూరు లో యువకుల మధ్య ఘర్షణ జరిగి హనీ కుమార్ అనే యువకుడిని దారుణంగా కొట్టి, చిన్న కత్తితో పొడిచి చంపారని అన్నారు. మృతిడికి (19) సంవత్సరాలు ఉంటాయి అని అన్నారు. అనంతరం పారిపోయారు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి రైల్వే కోడూరు పోలీసులు దర్యాప్తు చేపట్టారు. పోలీసుల కథనం మేరకు సమీర్ (21) జాబీర్ (21), హసన్ (18) అనే యువకులు హని కుమార్‌ను కొట్టి చంపారని రైల్వే కోడూరు పోలీసులు తెలిపారు.

## ఆలయాల జీర్ణోద్ధరణకు భూమి పూజ

**తంబళ్లపల్లి, మేయర్ న్యూస్:**తంబళ్లపల్లి మండల కేంద్రానికి సమీపంలోని మల్లయ్య కొండ ఆలయానికి సంబంధించిన పలు పురాతన ఆలయాలకు బుధవారం ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి భూమి పూజ చేశారు. ఉదయం మల్లయ్యకొండ మదాతం భావి వద్ద గల పురాతన వినాయకుడు ఆంజనేయస్వామి ఆలయాల స్థానంలోనే రెండు ఆలయాల పునర్నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ప్రధాన అర్చకులు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి చేత శాస్రోత్తకంగా హెూమంతో పాటు ప్రత్యేక పూజలు అర్చనలు అభిషేకాలు నిర్వహించి భూమి పూజ నిర్వహించారు. అనంతరం మల్లయ్య కొండ మధ్యలో గల వెలుగు మల్లమ్మ ఆలయ జీర్ణోదరణకు సైతం హైందవ సాంప్రదాయ పద్ధతిలో పూజలు నిర్వహించి ఆలయ జీర్ణోదరణకు భూమి పూజ చేశారు. చివరిగా మల్లయ్య కొండ క్షేత్రంలోని గౌరీ మాత ఆలయ జీర్ణోద్ధరణ కు సైతం శ్రీకారం చుట్టారు. ఆలయాల జీర్ణోదరణ కార్యక్రమంలో భాగంగా సంస్కృతి సాంప్రదాయాలకు అనుగుణంగా హెూమం తో పాటు ధూప దీప నైవేద్యాలు అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మల్లయ్యకొండ



మహాశివుని ఆలయ పున నిర్మాణం చేపట్టడం మా కుటుంబం చేసుకున్న పుణ్యఫలమని ఇందులో భాగంగా వినాయక ఆంజనేయస్వామి వెలుగు మల్లమ్మ గౌరీ మాత ఆలయాలు నిర్మాణాలు పూర్తయితే మల్లయ్య కొండ శోభ దశ దిశల వ్యాపించడం ఖాయమన్నారు. ఇప్పటికే మల్లయ్య కొండకు రోడ్డుతో పాటు పుష్కరిణి నిర్మాణం ఆలయ ప్రాంగణాలు అభివృద్ధి చేయడంతో నేడు నిత్యం వేలాదిగా భక్తులు స్వామివారిని దర్శించుకునే భాగ్యం కలిగినందుకు ఆ భగవంతునికి మా కుటుంబం సర్వదారుణపడి ఉంటుందని కొనియాడారు. కార్యక్రమంలో మల్లయ్య కొండ చైర్మన్ ఎంపీపీ అనసూయ నారాయణరెడ్డి, మైనుద్దీన్,మండలంలోని శివ భక్తులు సర్పంచులు,ఎంపీటీసీలు ,వైకాపా నాయకులు, కార్యకర్తలు,భక్తులు పాల్గొన్నారు.

# భూమిలేని పేదలకు భూములు పంచాలి

**కమలాపురం మేజర్ న్యూస్:**భూమిలేని పేదలకు ప్రభుత్వము భూములు పంపిణీ చేయాలని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్ భాషా తెలిపారు బుధవారం నగర పంచాయతీ పరిధిలోని మూడవ సచివాలయంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం బికె ఎం యు ద్వారా గ్రామ సచివాలయంలో సచివాలయ కార్యదర్శి ప్రణీత్ కుమార్ రెడ్డికి వినతిపత్రాన్ని సమర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ద్వారా ప్రధానమైన డిమాండ్లు వ్యవసాయ కూలీలకు భూమిలేని వారందరికీ బు పంపిణీ చేయాలన్నారు పేదలకు కుటుంబాలకు నెలకు పదివేల రూపాయలు కరువు పెన్షన్ ఇవ్వాలనీ నెలకు 35 కేజీల బియ్యం మిగతా నిత్యవసర సరుకులు అన్ని ఇవ్వాలి పేద విద్యార్థులకు అన్ని రకాల ఫీజులు రద్దు చేయాలనారు పేదల ఇంటి స్థల ఇంటికి ఉన్న కరెంటు బిల్లు బకాయిలన్నీ రద్దు చేయాలనీ పంటకు అనుగుణంగా పంట నష్టం అందుకోసము బ్యాంకులో రుణాలన్నీ మాఫీ చేయాలి కొత్త రుణాలు ఇవ్వాలనారు పశువులకు మేత నీరు సప్లై చేయాలి కరువు వలసను రక్షించడానికి గ్రామీణ



ఉపాధి హామీ చట్టాన్ని ప్రారంభించా లని ఉపాధి హామీ ద్వారా 200 రోజులు పని దినాలు కల్పించాలి రోజువారి కూలీ 600 ఇవ్వాలని గ్రామాల నుండి వలసలు వెళ్లిన కుటుంబాలను ఆదుకోవాల లని గ్రామీణ ప్రాంతంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీని తక్షణమే పెట్టి ఉపాధి కూలి పెంచాలని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం ఏరియా కార్యదర్శి బ్రహ్మం పాల్గొన్నారు.

# ప్రేమ పెళ్ళి చేసుకున్న ఆరు నెలలకే పరలోకానికి..

**- ఉరి వేసుకుని యువకుడు బలవన్మరణం..**
**- భర్త ఆత్మహత్యతో తల్లడిల్లిపోయిన భార్య..**
**- మేడుకుర్తి ఆసాదివారిపల్లెలో అలుముకున్న విషాదం....**

**మదనపల్లి క్రైమ్ మేజర్ న్యూస్ :** ప్రేమించి పెళ్లి చేసుకున్న ఓ జంట పెద్దలతో ఆపాయం ఉంటుందని స్వగ్రామం వదిలి ఆరు నెలల క్రితం మదనపల్లికి వచ్చి బసినికొండలోని ఓ అద్దె ఇంట్లో ఉంటున్నారు. భర్త భవన నిర్మాణం పనులు చేయడానికి వెళుతుండగా భార్య ఇంటి పట్టునే ఉంటుండేది. సజావుగా సాగిపోతున్న వీరి పచ్చని కాపురంలో తన భర్త స్వగ్రామానికి వెళ్లి పోదామని భార్యతో చెప్పడం ఇద్దరి మధ్య చిచ్చు రేపింది. దీంతో వారం రోజులుగా తరచూ భార్యా భర్తలు గొడవలు పడుతూ వస్తున్నారు. ఉరివేసుకొని భవన కార్మికుడు ఆత్మహత్య చేసుకున్న విషాదకర ఘటనకు సంబంధించి మదనపల్లి రూరల్ సీఐ సత్యనారాయణ బుధవారం మీసియాకు తెలిపిన వివరాలు ఇలా వున్నాయి. కలికిరి మండలం, మేడుకుర్తి సమీపంలోని ఆశాధి వారి పల్లి కు చెందిన డి రెడ్డయ్య కుమారుడు రాజేష్ (23) అదే ఊరికి చెందిన వైష్ణవి ని ఆరు నెలల క్రితం ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు. స్వగ్రామంలో ఉంటే పెద్దలతో ప్రమాదం పొంచి ఉంటుందని భావించి ఇద్దరు మదనపల్లి కి వచ్చేసి పుంగనూరు రోడ్డులోని బస్సునికొండలో ఓ అద్దె ఇంట్లో ఉంటున్నారు. రాజేష్ భవన నిర్మాణం పనులు చేస్తూ భార్యను పోషిస్తున్నాడు. ఈ క్రమంలోనే మంగళవారం కూలి పనుల డబ్బులు రావడంతో భర్త ఆ డబ్బుతో రాత్రి 10గంటలకు ఇంటికి వచ్చాడు. అప్పటికే వంట చేసిన భార్య వైష్ణవి భర్త రాక కోసం ఎదురు చూసింది. తను రాగానే కలిసి భోజనం చేయాలని కోరడంతో అతను



నిరాకరించాడు. దీంతో ఇద్దరు ఆవేశానికి లోనయ్యారు. ఇద్దరు భోజనం చేయకుండా అలిగి చెరోవైపు పడుకున్నారు. అర్ధరాత్రి సమయంలో లేసిన భర్త రాజేష్ భార్య చీరతో గదిలోని ఫ్యాన్ కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుని బలవన్మరణం చెందాడు. ఆలస్యంగా గుర్తించిన భార్య భర్త ఉరి వేసుకుని చనిపోవడం చూసి కేకలు వేయడంతో స్థానికులు గుమిగూడి ఘటన స్థలాన్ని పరిశీలించి సమాచారాన్ని మదనపల్లి రూరల్ పోలీసులకు చేరవేశారు. సీఐ సత్యనారాయణ, పోలీసులు ఘటన స్థలం వద్దకు చేరుకుని చనిపోయిన రాజేష్ మృతదేహాన్ని పరిశీలించారు. పంచనామా అనంతరం పోస్టుమార్టం నిమిత్తం మదనపల్లి జిల్లా ప్రభుత్వాసుపత్రిలోని మార్చురీకి తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు. రాజేష్ మరణ వార్తతో మేడికుర్తిలోని ఆశాది వారి పల్లెలో విషాదఛాయలు అల్లుకున్నాయి. ప్రేమించి పెళ్లి చేసుకున్న ఆరు నెలలకే రాజేష్ చనిపోవడంతో తల్లిదండ్రులు,బంధువులు జీర్ణించుకోలేకపోయారు. జిల్లా ఆస్పత్రికి చేరుకుని కన్నీరు మున్నీరుగా విలపించడం చూపరుల హృదయాలను కలిసి వేసింది. ప్రేమించి పెళ్లి చేసుకుని ఆరు నెలల కూడా తిరగకనే అనంత లోకాలకు వెళ్లిపోతివా నాయనా అంటూ తల్లిదండ్రులు గుండెల బాదుకుంటూ విలపించడంతో వారిని ఓదార్చడం ఎవరి తరం కాలేదు. రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# సుండుపల్లి మండల కేంద్రంలో 1.48 ఎకరాల్లో బస్టాండ్ నిర్మాణానికి భూమి పూజ

**-బస్టాండ్ నిర్మాణం కోసం స్థలం దాత వైసిపి నాయకుడు అజయ్ రెడ్డి**
**-ఎంపి నిధుల 20 లక్షలు మంజూరు చేసిన ఎంపి మిథున్ రెడ్డి**

**సుండుపల్లె మేజర్ న్యూస్:** అనేక తరాల నుండి సుండుపల్లె మండలకేంద్రంలో బస్టాండ్ సౌకర్యం లేక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఏదుర్కొంటున్నారని ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో బస్టాండ్ మంజూరు కావడం ఆనందంగా ఉందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు యర్రపురెడ్డి అజయ్ రెడ్డి,గాలివీటి విజయ సాగర్ రెడ్డి, ఏపి టూరిజం రాష్ట్ర డైరెక్టర్ అజంతరాణిలు పేర్కొన్నారు అన్నమయ్య జిల్లా, సుండుపల్లి మండల కేంద్రంలో 1.48 ఎకరాల్లో బస్టాండ్ నిర్మాణానికి సుండుపల్లి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు యర్రపురెడ్డి అజయ్ రెడ్డి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా భూమి పూజ నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బస్టాండ్ నిర్మాణం కోసం స్థలం కొనుగోలు చేసి మెయిన్ రోడ్డు నుండి బస్టాండ్ వరకు 80 అడుగుల విస్తీర్ణంతో రెండు వరుసల రోడ్డును ఏర్పాటుచేసి 1.48 ఎకరాల భూమిని బస్టాండుకు విరాళంగా ఇవ్వడం జరిగిందన్నారు.బస్టాండ్ నిర్మాణం కోసం గతంలో ఎంపి మిథున్ రెడ్డిని కోరడం జరిగిందని, వైసిపి ప్రభుత్వం రాగానే బస్టాండ్ నిర్మాణానికి చోరవ చుపుతానని హామీ ఇచ్చారని,హామీ ఇచ్చినట్లు రాజంపేట ఎంపి పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి తన నిధుల నుంచి బస్టాండ్ నిర్మాణానికి 20 లక్షలు మంజూరు చేశారని అన్నారు.బస్టాండ్ మంజూరుకు కృషిచేసిన ఎమ్మెల్యే మల్లికార్జునరెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.విజయదశమి సందర్బంగా మంచి గడియలు ముహూర్తం బాగుండడంతో ఎంపి మిథున్ రెడ్డి ఆదేశాలతో నేడు భూమి పూజ చేయడం జరిగిందని, త్వరలోనే ఎమ్మెల్యే, జడ్పి చైర్మన్, ఎంపి వైఎస్ఆర్ సిపి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డిలతో శిలాఫలకంతో శంకుస్థాపన మరింత ఘనంగా చేస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో పార్టీలకతీతంగా అన్ని పార్టీల నాయకులు కార్యకర్తలు అభిమానులు మండల వాసులు ఈ భూమి పూజ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.





# తెలుగుదేశం పాలనలో రైతులకు పెద్దపీట

**ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్:** కేంద్రప్రభుత్వ సహ కారంతో తెలుగుదేశం పాలనలో కస్టమ్ హైరింగ్ సెంటర్లను ప్రోత్సహించడం ద్వారా వ్యవసాయ యాంత్రీకరణ ప్రయోజనాలను చిన్న, సన్నకారు రైతులకు తెలియజేసి వారికి చేరువకావడం, హైటెక్, అధిక విలువ గల వ్యవసాయ పరికరాల హబ్ లను సృష్టించి వివిధ వ్యవసాయ పరికరాల ప్రదర్శన, పంపిణీ మరియు వాటి పట్ల అవగాహన కల్పించి మరియు దేశ వ్యాప్తంగా వున్న నిర్దేశిత పరీక్షాకేంద్రాలలో వ్యవ సాయ పరికరాల పనితీరు, పరీక్షలు నిర్వహించి అన్నదాత రైతన్నలకు అన్నివిధాల అండగా నిలబడిన చంద్రబాబు నాయుడు ని కేవలం వ్యక్తికత కక్షతో ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి అక్రమ అరెస్ట్ చేయిం చడాన్ని నిరసనగా పట్టణ నందమూరి యువసేవా సమితి ఆధ్వర్యంలో వరుసగా చేపట్టిన నిరసన దీక్షలలోభాగంగా 46 వ రోజు స్థానిక తహసిల్దారు కార్యాలయ ఆవరణలోని వ్యవసాయ సమాచార, సలహాకేంద్రం ఎదుట బాబు తోనే మేము అంటూ ప్ల కార్డులు (ప్రకటనా పత్రాలు) పట్టుకుని నారా చంద్రబాబునాయుడుసంపూర్ణఆరోగ్యంతో నిర్దోషి గా బయటకు రావాలని సంఘీ భావం తెలిపిన యీ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ రాష్ట్రప్రధానకార్యదర్శి సి.గుర్రప్ప యాదవ్, తెలుగుదేశంపార్టీ కడప పార్లమెంటరీ మైనారిటి సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి టప్పా మహబూబ్ బాష, పట్టణ సిబిఎన్ ఆర్మీ ఇన్చార్జ్ సిజె.వెంకట సుబ్బయ్య,కడపపార్లమెంటరీ తెలుగు దేశంపార్టీ కార్యదర్శిసి.సిద్ధయ్య, కడప పార్లమెంటరీ తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి కూన పురి రామునాయుడు, నందమూరి యువసేవా సమితి అధ్యక్షుడు గోమేధికమ్ సుదర్శన్ పాల్గొన్నారు.

# డాక్టర్ ఎన్.సేతు సేవలు అమోఘమైనవి

– బీఎస్పీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బందెల గౌతమ్ కుమార్



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** మహనీయుల పుట్టిన రోజు వారు పుట్టిన మాసం అంతా జరుపుకోవడం వారికి ఇచ్చే గౌరవమని బీఎస్పీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బందెల గౌతమ్ కుమార్ పేర్కొన్నారు.తనకు విద్య,బుద్దులు నేర్పిన గురువు విజయభారతి ఇంగ్లీషు మీడియం హైస్కూల్ వ్యవస్థాపకులు డాక్టర్ ఎన్.సేతు పుట్టిన రోజు వేడుకలను బీఎస్పీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బందెల గౌతమ్ కుమార్ ఘనంగా నిర్వహించారు.అక్టోబర్ 13న జన్మించిన మహనీయుడుడాక్టర్ ఎన్.సేతు పుట్టిన రోజునుబుధవారంవిజయభారతి ఇం గ్లీషుమీడియంహైస్కూల్‌నందు బియా స్పీ నాయకుల మధ్య కేక్ కట్ చేసి పంచిపెట్టారు. దుశ్శాలువతో సన్మానించి, తలపాగా ధరింపజేసి, శుభాకాంక్షలు తెలిపారు. తనకు విద్య అందించి ఉన్నతస్థాయికిఎదగడానికిదోహదం చేసిన గురువు ఎన్.సేతు కాళ్లకు నమస్కరించి తన సంస్కారాన్ని చాటుకున్నారు. విద్యా సంపన్నులు డాక్టర్ ఎన్.సేతుపుట్టినరోజునతాను అందు బాటులో లేని కారణంగానేడుపుట్టినరోజునిర్వహి ంచడం జరిగిం దన్నారు. ఎందరికో విద్యాబుద్ధులు నేర్పిన మహ నీయులు డాక్టర్ ఎన్.సేతు అంటూ కొనియాడారు. మహనీయులపుట్టినరోజువేడుకలువారుజన్మిం చిన మాసంఅంతాజరుపుకోవడంఆనవాయితీ అన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న తహసిల్దార్ శ్రీనివాసులు

# ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ సమావేశం...

**ములకలచెరువు, మేజర్ న్యూస్ :** ములకలచెరువు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం ఎస్సీ ఎస్టీ మానటరింగ్ సమావేశం తహసిల్దార్ శ్రీనివాసులు అధ్యక్షతన నిర్వహిం చారు. గ్రామాలలోని ఎస్సీ కాలనీలలో మరుగు దొడ్లు, మురికినీటి కాలువలు,సిసి రోడ్లు,విద్యుత్ దీపాలు,వ్యవసాయ భూముల సమస్యలు ఇలా అనేక విషయాలపై అర్జీల రూపంలో అధికారుల దృష్టికి సమావేశంలో తెచ్చినా కూడా సమస్యలు మాత్రం పరిష్కారం కావడం లేదని, సమావేశం మూడు గంటల పాటు జరిపేసి సమస్యల గురించి పట్టించుకోకుండా అధికారులు వ్యవహరిస్తున్నారని కమిటీ సభ్యులు ఎమ్మార్పీఎస్ నాయకులు సుధాకర్, శ్రీరాములు,బాస్ నాయకులు రెడ్డప్ప తెలిపారు. సమస్యలు పరిష్కారం కాకపోవడంతో సమావేశానికి చా లామంది ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు గైర్హాజరయ్యారు. ఈ సందర్భంగా మానిటరింగ్ కమి టీ సభ్యులు మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీలో సమ స్యలపై ఇచ్చే అర్జీలపై ఎప్పటికప్పుడు అధి కారులు పరిష్కారం చూపకుండా నిర్లక్ష్యం చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నిసార్లు సమావేశాలు జరిగినా అదే ముందులే చేసేద్దాం,వచ్చే సమా వేశానికి పూర్తి చేస్తాం అని అధికారులు మభ్యపెడు తున్నారు తప్పా సమస్యలు పరిష్కరించడంలో చొరవ చూపడం లేదన్నారు. అన్ని గ్రామాలలో ఎస్సీ ఎస్టీలకు రెవెన్యూ అధికా రులు స్మశాన వాటిక కోసం భూమిని కేటాయి ంచాలని ప్రభుత్వ ఉత్తర్వులు వున్నాయి.ఎన్నో గ్రామాలలో ఎస్సీ ఎస్టీలకు స్మశాన వాటికలు కొన్ని గ్రామాలకు ఉన్నా వాటికి సరైన దారి సౌకర్యాలు లేవు, కొన్ని స్మశాన వాటికలు భూ కబ్జాకు గురయ్యాయి, వాటిని పరిష్కరించాలని అన్నారు. సమావేశం ఎప్పుడు జరిపే విషయంపై సక్రమ మైన సమాచారం కూడా ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులకు తెలపడం లేదని, అదే విధంగా కమిటీ సమావేశం గురించి పత్రిక విలేకరులకు కూడా సమాచారం ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా ఎస్సీ ఎస్టీల సమస్యలు అధికారులకు తెలియజేసి పరిష్కరించుకునేందుకు ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సమావేశం ఏర్పాటు చేసిందని, అయితే అధికారుల నిర్లక్ష్యం వల్ల ఎస్సీ ఎస్టీలకు సరైన న్యాయం జరగడం లేదన్నారు. అదేవిధంగా గ్రామాలలో సమస్యలు తెలుసుకునేందుకు ప్రతి నెల ఎస్సీ ఎస్టీ గ్రామాలలో పర్యటించి, పల్లె నిద్ర చేసి సమస్యలు తెలుసుకోవాల్సిన అధికారులు వీటిపై దృష్టి సారించడం లేదన్నారు.ఈ విషయంపై జిల్లాలో జరిగే మానిటరింగ్ సమావేశంలో జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళుతున్నట్లు తెలిపారు. ఈ సమా వేశంలో తహసిల్దార్ శ్రీనివాసులు, ఎంఈఓ, వెంకటరమణ, వైద్యాధి కారి, పంచాయతీ కార్య దర్శులు, వీఆర్వోలు, ఎమ్మార్పీఎస్ నాయకులు రమణ తదితరులు పాల్గొన్నారు.

# రైతాంగాన్ని ఆదుకునే చర్యలు తీసుకోకపోవడం దారుణం

వనరులు ఉన్న వినియోగించుకోకపోవడం వివక్ష కారణమా? – పులివెందుల టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి



**పులివెందుల మేజర్‌న్యూస్ :** ఖరీఫ్ సీజన్లో వర్షా భావ పరిస్థితులు లేకపోయినప్పటికీ ప్రత్యామ్నాయ మార్గాలను చూపే ప్రయత్నం ఈ ప్రాంత ప్రజా ప్రతినిధులు అధికారులు చేయకపోవడం దారుణ మని వనరులు పుష్కలంగా ఉన్నప్పటికీ వాటిని వినియోగించేందుకు చర్యలు చేపట్టకపోవడం ఈ ప్రాంత రైతాంగం పై ప్రజా ప్రతినిధులకు గల వివక్ష కారణమని పులివెందుల టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి పేర్కొన్నారు. బుధవారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్లో వర్షాభావ పరిస్థితులు తక్కువగా ఉండడం వలన రైతాంగం అనేక విధాలుగా ఇబ్బందులు పడడం జరుగుతుందని వాటిపై అధికారులు గానీ ప్రజా ప్రతినిధులు గాని ఆలోచించి ఆదుకునే చర్యలు చేపట్టకపోవడం దారుణమని, పైడిపాలెం రిజర్వా యర్ నందు నాలుగు టీఎంసీలు, గండికోటలో 19 టీఎంసీలు మరియు చిత్రావతిలో నీటి నిలువలుఅధికంగా ఉన్నాయని పార్టీల కతీతంగా రైతాంగంతో సమావేశం ఏర్పాటుచేసిఆయాడిస్ట్రిబ్యూటర్ల ద్వారా కాలువలకు తరలించి రైతాంగానికి తెలియజేసి ప్రత్యామ్నాయ పంటలకు ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాల్సిన అధికారులు అలసత్వం వహి ంచడం దేనికి సంకేతం అని, కెనాల ద్వారా నీటి తరలింపు వలన కనీసం ఐదు ఎకరాలు ఉన్నటు వంటి రైతాంగం పూర్తిస్థాయిలో కాకపోయినా రెండు ఎకరాల నైనా సాగులోనికి తీసుకువచ్చి కనీసం జీవనాధారానికి అవసరమైనటువంటి ఆదా యాన్ని అయినా పొంద్ గలరు అని అటువంటి చర్యలు తీసుకోలేదని, రైతాంగం తమ స్వశక్తితో అర్జించే ఆదాయాలకు గండి కొడుతూ కేవలం నెల ఆఖరిలో ప్రభుత్వం అందించే సహాయాల కోసం ఎదురు చూసేలా చూడడం రైతాంగం పట్ల చూపి స్తున్న వివక్షగానే పరిగణించడం జరుగుతుందని, రైతాంగానికి9గంటలుఇవ్వవలసినటువంటి విద్యు త్తును ఏడు గంటలు కూడా సక్రమంగా అందిం చడం లేదని ఈ ప్రభుత్వం రైతాంగాన్ని నిర్లక్ష్యం చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదని అధికారులు మరియు ప్రజాప్రతినిధులను హెచ్చరించారు, అదేవిధంగా విజయదశమి పురస్కరించుకొని తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించడం జరిగిందని రానున్న కాలంలో పూర్తిస్థాయిలో ప్రజా సమస్యల కొరకు పనిచేసేలా సిబ్బంది మరియు ప్రజా ప్రతినిధులు 24/7 అందుబాటులో ఉంటారని తెలి యజేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు వెంకటరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తాహసిల్దార్ ఆధ్వర్యంలో జగనన్న సురక్ష



**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసం ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని కొత్తపల్లి పంచాయతీ పరిధిలోని అమృత నగర్ 5 వ సచివాలయం నందు సర్పంచ్ కొనిరెడ్డిశివచంద్రారెడ్డిప్రారంభించారు.ప్రభుత్వ ఆదేశాల మేరకు తాహసిల్దార్ నజీర్ అహ్మద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా, సదరు కార్యక్రమంలో ప్రజల కొరకు ఏర్పాటు చేసిన స్టాల్స్ ను పరిశీలించి, క్యాంపు నందు అందిస్తున్న వైద్య సేవల వివరాలను వైద్యులను అడిగి తెలుసుకొని, ప్రజలకు మందులు పంపిణీ చేస్తున్న తీరును ఆయన అడిగి తెలుసుకున్నారు. ప్రజలు ఈ కార్యక్ర మాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో పలువురు కొత్తపల్లి పంచాయతీ ఎంపీటీసీలు, వార్డ్ మెంబర్లు, పాల్గొన్నారు.

# పలు కార్యక్రమాలలో ఏవీ లక్ష్మీదేవమ్మ



**కురబలకోట, మేజర్‌న్యూస్ :** కురబలకోట మండలం మట్లివారిపల్లి గ్రామం లోని ఎర్రమద్దువారిపల్లి బుధవారం మాజీ ఎమ్మెల్యే ఏ వి లక్ష్మీదేవమ్మ టిడిపి నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు శ్రీనాథ్ రెడ్డి నీరుగట్టువారి పల్లి రాజానగర్ లోని వారి ఇంటికి వెళ్లి వారిని వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం తంబళ్లపల్లి మండలం గుండ్లపల్లి వాస్తవులు మదనపల్లి రెండో వార్డ్ శ్రీవారి నగర్ లో టిడిపి నాయకులు ఎర్రబెల్లి వెంకట రమణ రెడ్డి గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ కార్య నిర్వాహక కార్యదర్శి గుత్తికొండ త్యాగరాజు, టిడిపి నాయకులు నియోజకవర్గ తెలుగు అధ్యక్షులు శ్రీనాథ్ రెడ్డి,టిడిపి నాయకులు పురుషోత్తం బాబు, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఆయుభాష, రాజంపేట కార్యదర్శి పూసమోహన్ రెడ్డి, చేనేత నాయకులు ఎన్ బాలకృష్ణారెడ్డి, మాజీ మండల అధ్యక్షులు విశ్వనాథరెడ్డి, ఎరుకల రెడ్డి, తలారి మంజు,సురేష్,గుత్త సుధాకర్ నాయుడు, శంకర్ రెడ్డి,మోహన్ రెడ్డి, దెయ్యాల శ్రీనివాసులు, షేక్ షాకీర్,శంకర్,టిడిపి నాయకులు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# తుమ్మరకుంటలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం...

**పెద్దతిప్పసముద్రం, మేజర్‌న్యూస్:** పెద్దతిప్పసముద్రం మండలం తుమ్మర కుంట గ్రామ సచివాలయ పరిధిలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంజరిగింది.ఈసందర్భంగాఎంపీపీ మహమ్మద్, జడ్పీటీసీ ఉంగరాల శివన్న, మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్షపథకంద్వారాపేదలఇంటిముంగిటకే వైద్య సేవలు అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంతో పేదలకు ఎంతో మేలు జరుగు తోంద న్నారు. ఈ వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా వైద్యులు రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్టాల్స్ ను వారు సందర్శించారు. కార్యక్రమంలో ఎంపీడీవో గిరిధర రెడ్డి, మండల సచివాలయ కన్వీనర్‌డ్రిప్‌రమణ, వైసీపీ మండల అధ్యక్షులు గణపతి రెడ్డి, స్థానిక సర్పంచ్ లోకేష్ రెడ్డి, వైద్యులు శంకర్, యస్దాని, మడుమూరు సర్పంచ్ నాగరత్నమ్మ భాస్కర్ నాయుడు, హౌసింగ్ ఏఈ శ్రీనివాసులు, మాజీ సర్పంచ్ గిరి స్వామి, ఐసీడీఎస్‌సూపర్వైజర్ నాగరత్నమ్మ, ఆర్డబ్ల్యూఎస్ మెకానిక్ చంద్రశేఖర్, గ్రామ సచివాలయకన్వీనర్‌రమణ, వైసీపీ నాయకులు మునిరెడ్డి, ప్రదీప్, సచివాలయ సిబ్బంది, వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# పేదల ఆరోగ్య పరిరక్షణకు జగనన్న సురక్ష

## - జాయింట్ కలెక్టర్ గణేష్ కుమార్



పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్లు

**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు రక్షగా నిలుస్తోందని వైఎస్ఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్ గణేష్ కుమార్ పేర్కొన్నారు. మండల పరిధిలోని నీలాపురం సచివాలయం నందు నీలాపురం సర్పంచ్ పల్లె రామయ్య, మూడ ంిడ్లపల్లె సర్పంచ్ మంచాల రాజగోపాల్ రెడ్డిల ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహిం చారు. ముఖ్య అతిథిగా జిల్లా జాయింట్ కలెక్టర్ గణేష్ కుమార్ పాల్గొని సురక్ష క్యాంపును పరిశీలించారు. అధికారులకు ఆరోగ్య సురక్ష మీద పలు సూచనలు, సలహాలు అందివ్వడం జరిగింది. మండల ప్రత్యేక అధికారి ఓబులేసు నందన్, ఎంపీడీవో అన్నపురెడ్డి జగదీశ్వర్ రెడ్డి, తహశీల్దార్ రామకుమారి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తృకంగా రూపొందించిన జగనన్న ఆరోగ్య సురక్ష ప్రతి పేదవానికి ఆరోగ్య రక్షగా ఉపయోగపడుతుందని వివరించారు. గ్రామంలో ఏర్పాటుచేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు ఉపయో గించుకోవాలని వారు సూచించారు. ఆరోగ్య సమస్యలు వారు స్పెషలిస్ట్ డాక్టర్ల చేత పరీక్షలు చేయించుకుని వారి సూచనల ప్రకారం మందులు వాడుతూ. ఆరోగ్యంగా ఉండాలని వారు తెలియ జేశారు. రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి మెరుగైన వైద్యం అందించే లక్ష్యంతో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని రూపొందించి, ఇంటికి వైద్యులు వెళ్లి వారి ఆరోగ్య సమస్యలు తెలుసుకుని తగిన సూచ నలు ఇస్తూ వారిఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకొని మెరుగైన చికిత్సలు వైద్యం అందిస్తున్నా రని వివరించారు. అంగన్వాడీల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పౌష్టికాహారం స్టాల్ ను అధికారులు తిలకించారు. గర్భవతు లకు, బాలింతలకు, పసి పిల్లలకు, రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాలలో అనేక రకాల పౌష్టికాహార పదార్థాలను అందిస్తుందని అధికా రులు తెలిపారు. ప్రాథమిక వైద్యులు డాక్టర్ సమీరా, డాక్టర్ వికసిత, ప్రతిష్టా, రిమ్స్ నుంచి వచ్చిన డాక్టర్ శ్యామ్ కుమార్, డాక్టర్ దీపక్ టోనీలు పాల్గొని రోగులకు వైద్యం నిర్వహించారు. కంటి వైద్య నిపుణులు డాక్టర్ చంద్రమౌళి పాఠశాలవిద్యార్థులకు,గ్రామస్తులకు కంటి పరీక్షలు నిర్వహించారు. గతవారం రోజుల నుంచి ఏఎన్ఎంలు సలోమి, అంబికా, సిహెచ్ఓ హరి చందన ఇంటింటికి వెళ్లి బీపీ షుగర్ వంటి వ్యాధులకు పరీక్షలు నిర్వహించి టోకెన్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లు ముడుమాల మహానంది రెడ్డి, విజయ్ కుమార్, వీఆర్వో జమాల్ భాష, పంచాయతీ సెక్రెటరీ చెంద్రాయుడు, సచివాలయ సిబ్బంది, పీ హెచ్ సి సిబ్బంది, అంగన్వాడీ కార్య కర్తలు, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు..



అధికారులకు సూచనలు అందిస్తున్న జేసీ గణేష్ కుమార్

# నారా భువనేశ్వరిని కలిసిన ఆర్.జె.వెంకటేష్



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** మాజీ ముఖ్యమంత్రి,టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా ఆయన సతీమణి నారా భువనేశ్వరి న్యాయం గెలవాలి అనే పేరుతో ప్రజల్లోకి వెళ్తున్నారు. ఇందులో భాగంగా బుధవారం ఉమ్మడి చిత్తూరు జిల్లా,నారావారిపల్లెకు భువనేశ్వరి విచ్చేశారు. ఈ నేపథ్యంలో మదనపల్లి పట్టణానికి చెందిన టిడిపి రాజంపేట పార్లమెంటు అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్ తమ అధినేత చంద్రబాబు నాయుడుకి సంఘీభావంగా నారా భువనేశ్వరిని కలిసి తన మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆర్.జె.వెంకటేష్ మాట్లాడుతూ 40 ఏళ్ల రాజకీయ జీవితంలో మచ్చలేని నాయకుడిగా చంద్రబాబు నాయుడుగా ముద్ర వేసుకున్నాడన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తల ప్రార్థనలు ఫలించి త్వరలోనే చంద్రబాబు తిరిగి వస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. మాజీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గౌనివారి శ్రీనివాసులు,మాజీ ఎమ్మెల్యే రంగస్వామి నాయుడు మదనపల్లె తెలుగుదేశం పార్టీ నేతలు రాటకొండ మధుబాబు,తుమ్మలపాటి తులసి ప్రసాద్,తాళ్ల మధు కృష్ణ,రాజశేఖర్, తదితరులు నారా భువనేశ్వరిని కలిసిన వారిలో ఉన్నారు.

# వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో ప్రతి గడపకు సంక్షేమ పథకాల వెల్లువ

## - మున్సిపల్ ఇంచార్జ్ వైయస్.మనోహర్ రెడ్డి



**పులివెందుల మేజర్‌న్యూస్ :** వైసిపి ప్రభుత్వంలో ప్రతి గడప గడపకు సంక్షేమ పథకాల వెల్లువ జరుగుతోందని మున్సిపల్ ఇంచార్జి వైయస్ మనోహర్ రెడ్డి 28వ వార్డు కౌన్సిలర్ గుల్జార్ బేగం పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా బుధవారంపార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి ఆదేశాల మేరకు మునిసిపల్ ఇంఛార్జి వైఎస్ మనోహర్ రెడ్డి ఆధ్వర్యం లో పులివెందుల మునిసిపాలిటీ పరిధిలోని స్థానిక నలంద స్కూల్ వద్ద మరియు వీరారెడ్డి వాటర్ ప్లాంట్ నుండి ప్రారంభమైపెద్ద కొండప్ప కాలనీసచివాలయం పరిధిలోని పార్నపల్లి రోడ్, పెద్ద కొండప్ప కాలనీ తదితర ప్రాంతాల లో గడప గడప కు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సచివాలయాల ప్రాంతాలలోని వీదుల్లోని ప్రతి ఇంటి గడప కు వెళ్లి ప్రతి ఒక్కరి కుటుంబానికి జగనన్న ప్రభుత్వం లో జరిగిన మంచిని వైఎస్ మనోహర్ రెడ్డి ప్రజలకు తెలియచేశారు. అలాగే భవిష్యత్తు లో జరగబోయే ఎన్నికలలో జగన్మోహన్ రెడ్డికి అవినాష్ రెడ్డికి మద్దతుగా నిలవాలని ప్రజలకు తెలియచేశారు. కార్యక్రమం లో ప్రజల నుంచి వచ్చిన సమస్యలను అధికారుల ద్వారా పరిష్క రించడం జరిగింది, కార్యక్రమం లో మునిసిపల్ చైర్మన్ డాక్టర్ వల్లెపు వరప్రసాద్ ,సివిల్ సప్లైస్ డైరెక్టర్ హాల్ గంగాధర్ రెడ్డి,వైస్‌చైర్మన్‌హాఫీజ్, ఓతూరు రసూల్, వీరారెడ్డి, జెసియస్ ఇంఛార్జులుచంద్రమౌళి, పార్నపల్లి కిషోర్ కౌన్సిలర్‌గుల్జార్,శ్యామలదేవికోడి రమణ, సిద్దయ్య, డానియల్ , కోఆప్షన్ చంద్రమౌళి వైఎ స్సార్సీపీ నాయకులుయార్వ వెంకట సుబ్బయ్య, పద్మనాభరెడ్డి, కృష్ణ,రవి,సుభాష్ మెకానిక్ శేఖర్,,ప్రదీప్ నాయుడు,సంపత్, ఓబులేసు వైఎ స్సార్సీపీ యూత్ మహి, యొహన్ ,భాష,విష్ణు, హర్ష,మహేష్ వైఎస్ ఆర్సీపీ నాయకులు, మస్తాన్ ఎ యస్ ఐ. మిడుతురు చంద్రశేఖర్ , కార్య కర్తలు, అభి మానులు, మాజీ కౌన్సిలర్ లు,బూత్ కమిటీ వారు, సచివాలయ వాలంటీర్ రవికన్వీనర్ లు,గృహ సారథులు, చంద్రమౌళి, మెప్మా సిబ్బంది ,సచివాలయ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి కార్యాలయం ప్రారంభోత్సవం





**బద్వేల్ రూరల్ మేజర్ న్యూస్:** అట్లూరు మండలం రెడ్డిపల్లి పంచాయతీలో తెలుగుదేశం పార్టీ మండల కార్యాలయాన్ని యువ నాయకులు రితేష్ కుమార్ రెడ్డి బుధవారం ప్రారంభించారు. క్షేత్రస్థాయిలో పార్టీ శ్రేణులంతా మరింత సమన్వయం, ఉత్సాహంగా పని చేసేందుకు కార్యాలయం ఎంతో ఉపయో గపడుతుందని ఆయన తెలిపారు. టీడీపీ మండల అధ్యక్షుడు మల్లికార్జున రెడ్డి ఆధ్వర్యంలో.. నాయకులు రామ చంద్రారెడ్డి, నందగోపాల్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, రాధాకృష్ణ రెడ్డి, సుధాకర్ రెడ్డి, పుల్లారెడ్డి, విష్ణు టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పులివెందుల అర్బన్ ఎస్ఐగా విష్ణు నారాయణ



**పులివెందుల మేజర్ న్యూస్ :** పులివెందుల పట్టణ అర్బన్ ఎస్సైగా విష్ణు నారాయణ పదవి బాధ్యతలు బుధవారం చేపట్టారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు గతంలో ఉన్నటువంటిఎస్సైసత్యనారాయణశెట్టిని విఆర్ కు పంపించగా, స్పెషల్ బ్రాంచ్ లో ఉన్న ఎస్సై విష్ణు నారాయణ ను పులివెందుల ఎస్సైగా ఆదేశాలు జారీ చేయడంతో వారు పదవి బాధ్యతలు చేపట్టారు. ఈసందర్భంగా ఎస్సై మాట్లాడుతూ పులివెందుల పట్టణంలో మట్కా జూదం బెట్టింగ్ లాంటివి మరియు అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడే వారిని చట్టరీత్యా శిక్షించే విధంగా విధులు నిర్వహిస్తారని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల బతుకులు వెలుగు రావాలంటే బాబు సీఎం కావాలి



**యర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** నగరంలోని 2 వార్డులో జమ్మలమడుగు నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ భూపేష్ సుబ్బిరామిరెడ్డి బుధవారం బాబుతో నేను కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఇంటికి తిరుగుతూ రాబోయేఎన్నికలలోచంద్రబాబునాయుడునుముఖ్యమంత్రిగా నన్ను ఎమ్మెల్యేగా గెలిపించాలని తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టోను అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఏ ఆధారం లేకుండా చంద్రబాబు నాయుడుని అక్రమ అరెస్టు చేశారని, తెలుగుదేశం పార్టీ ప్రజల్లో ఆదరణ చూసి ఓర్వలేక జగన్ ప్రభుత్వం నియంతల వ్యవహరిస్తుందని, పేద ప్రజల బతుకుల్లో వెలుగు రావాలంటేచంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని మినీ మేనిఫెస్టోను అందించారు. మండల ఇన్చార్జ్ జయరాం రెడ్డి తెలుగుదేశం పార్టీ బాధ్యతలు మోహన్ రెడ్డి ,ప్రసాద్, ప్రభు దానం, యోహాన్, కొండారెడ్డి,తుంగ మోహన్ ,సలీం ,స్వరూప్ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేదలకు వైద్యం అందించడమే లక్ష్యం : ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



**జమ్మలమడుగు మేజర్ న్యూస్ :** ప్రతి పేదవానికి ఉచిత వైద్యం అందించడానికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జగనన్న సురక్ష వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారని ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి అన్నారు బుధవారం నియోజకవర్గంలోని పెద్దముడియం మండలం పాలూరు గ్రామంలో హై స్కూల్ నందు వైద్య శిబిరం నిర్వహించారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూదేశంలో ఎక్కడా లేని విధంగా ప్రతి ఇంటిని జల్లెడ పడుతూ ప్రజల ఆరోగ్య సమస్యలను క్షేత్రస్థాయిలోనే గుర్తించి, ఒక్క రూపాయి కూడా ఆర్థిక భారం లేకుండా పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించడమే లక్ష్యంగా 'జగనన్న ఆరోగ్య సురక్ష' కార్యక్రమానికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి శ్రీకారం చుట్టారు. అన్నారు ఈ కార్యక్రమంలో భాగంగా పెద్దముడియం మండలం పాలూరు గ్రామం స్కూల్ లో పాల్గొని స్వయంగా పరిశీలించిన ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్ రెడ్డి పేద బడుగు బలహీన వర్గాల కోసం జగనన్న సురక్ష వైద్యం ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు అంతే కాకుండా కార్పొరేట్ స్థాయిలో పేదలకు వైద్య సేవలు అందించేందుకు ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని అన్నారు పేదల కోసం ఆరోగ్యశ్రీ వంటి పథకాలను పెట్టి ఉష్ణ వైద్యాన్ని అందించడమే లక్ష్యంగా ఎన్నుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, అధికారులు, సర్పంచ్ లు,ఉప సర్పంచ్ లు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ప్రజలు పాల్గొన్నారు..



## వెలుగు మండల సమాఖ్య కార్యవర్గ సమావేశం



**కలసపాడు మేజర్‌న్యూస్ :** కలసపాడు వెలుగు ఆఫీస్ నందు బుధవారం వెలుగు పీడీ ఆనంద్ నాయక్ మాట్లాడుతూ సంఘ సమావేశాలు, వివో లో సమావేశాలు ఖచ్చితంగా జరగాలి. నగదు రహిత లావాదేవీలు జరగాలి. బాల్య వివాహాలు అరికట్టాలి. గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం అందేటట్లు చూడాలి. బడిబయటి పిల్లలను బడిలో చేర్పించాలి. మహిళల సమస్యలు ఏమైనా ఉంటే జెండర్‌కమిటీకితెలియ జేయవలెను. స్త్రీనిధిరుణాలనుసద్వినియోగం చేసుకో వలెను. తీసుకున్న అప్పులకు జీవనోపాధి కొనుగోలుచేసుకోవాలిఅనిఆయన అన్నారు ఈ కార్యక్రమానికిఏరియాకోఆర్డినేటర్ సుబ్బారెడ్డి., యల్‌సిరవి,వెలుగుసీసీలు,అకౌంటెంట వెలుగుసిబ్బంది.డ్వాక్రాగ్రూపుసభ్యులు పాల్గొన్నారు

## విలేఖరులు కావలెను

17 సంవత్సరాలుగా వెలువడుతున్న ప్రముఖ తెలుగు దినపత్రికలో పనిచేయడానికి మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో విలేఖరి, ఆర్.సి. ఇన్‌చార్జి, స్టాఫ్ రిపోర్టర్‌గా పని చేయడానికి వెంటనే దరఖాస్తు చేసుకోండి.

**కడప జిల్లా**

**కడప నియోజకవర్గంలో**
కడప సిటీ, క్రైం
టౌన్, అర్బన్
**జమ్మలమడుగు నియోజకవర్గంలో**
జమ్మలమడుగు అర్బన్,
మైలవరం,
పెద్దముడియం

**ప్రొద్దుటూరు నియోజకవర్గంలో**
ప్రొద్దుటూరు రూరల్, అర్బన్
**మైదుకూరు నియోజకవర్గంలో**
చాపాడు, ఖాజీపేట,
బీ మఠం
**బద్వేలు నియోజకవర్గంలో**
బద్వేలు ఆర్సీ ఇన్‌చార్జ్
బద్వేలు టౌన్,అర్బన్

**అన్నమయ్య జిల్లా**

**రాయచోటిలో**
రాయచోటి క్రైం, సంబేపల్లి
**పీలేరు నియోజకవర్గంలో**
గుర్రంకొండ
**రాజంపేట నియోజకవర్గంలో**
ఒంటిమిట్ట, వీరబల్లి
ఓబులవారిపల్లి, పెనగలూరు

**మదనపల్లి నియోజకవర్గంలో**
మదనపల్లి రూరల్, అర్బన్
**తంబళ్లపల్లె నియోజకవర్గంలో**
పిటియం, పెద్దమండ్యెం
కడప వైఎస్సార్, అన్నమయ్య జిల్లాలలో అన్ని కేంద్రాల్లో పని చేయడానికి ఆసక్తి కలిగిన అనుభవజ్ఞులైన వారు సంప్రదించ వచ్చును.

సూర్య

**యన్.ఆరీఫ్ అలి** రీజినల్ మేనేజర్
**ఇర్షాద్ బేగ్** బ్రాంచ్ మేనేజర్

సెల్ :
80740 10854
98854 04140
76720 42522

## రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ తెదేపా నాయకున్ని పరామర్శించిన తెలుగు తమ్ముళ్లు

**నిమ్మనపల్లె మేజర్‌న్యూస్:** రాజంపేట పార్లమెంటరీ అధికార ప్రతినిధి ఆర్జే వెంకటేష్ రాష్ట్ర రైతు కార్యనిర్వాక కార్యదర్శి రాటకొండ మధుబాబు మీడియాతో మాట్లాడుతూ నిమ్మనపల్లె మండలం నిమ్మనపల్లి పంచాయతీ ఉప్పరపల్లిలోని శ్రీపతి స్వగృహంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయాలపాలైన నిమ్మనపల్లె హాస్పిటల్ మాజీ చైర్మన్ శ్రీపతిని కలిసి పరామర్శించి ఆయురారోగ్యాలు బాగుండాలనికోరుతూఇప్పటిలాగే తెలుగు దేశం పార్టీలో చురుకుగా వ్యవహరించాలని త్వరగా కోలుకోవాలని భగవంతుని కోరుకుం టున్నామనివారు తెలిపారు ఈ కార్యక్ర మంలో రాజంపేట పార్లమెంటు అధికార ప్రతినిధి ఆర్జే వెంకటేష్ రాష్ట్ర రైతు కార్య నిర్వాహ కార్యదర్శి రాటకొండ మధుబాబు కొండా మరిపల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు కే కృష్ణ తాళ్ల మధు చెన్నం రాజశేఖర్ ఉన్నారు

## పులివెందులలో చేపట్టిన అభివృద్ధి పనులన్నింటినీ వేగవంతం చేయాలి

**పులివెందుల మేజర్ న్యూస్ :** పాడా పరిధిలో పులివెందుల నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనులను డిసెంబర్ మాసం నాటికి సంపూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వి. విజయ్ రామరాజు సంబంధిత అధికారులను ఆదేశిం చారు. బుధవారంకలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో పులివెందుల నియోజకవర్గ అభివృద్ధి పనులపై జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో కలెక్టర్ తోపాటు అసిస్టెంట్ కలెక్టర్ మౌర్య, పాడా ఓఎస్డీ అనిల్ కుమార్ రెడ్డి, సంబంధిత శాఖల అధికా రులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విజయ్ రామరాజు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి స్వంత నియోజకవర్గం పులివెందులలో చేపట్టిన అభివృద్ధి పనులన్నింటినీ వేగవంతం చేసి నిర్దేశిత సమయంలోగా పూర్తి



చేసేందుకు అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. పులివెందులలో పురోగతిలో ఉన్న వివిధ అభివృద్ధి పనులలో భాగంగా ప్రధానంగా సిటీ సెంట్రమ్, ఉలిమెల్ల లేక్ వ్యూ, జగనన్న హౌసింగ్ కాలనీల్లో మౌలిక వసతులతో పాటు.. మోడల్ టౌన్ లో భాగంగా చేపట్టే వివిధ అభివృద్ధి పనుల కోసం చేపట్టిన భూసేకరణ ప్రక్రియలో ఎలాంటి సమస్య, పెండింగ్ లేకుండా క్లియర్ చేయాలని సబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో పులివెందుల ఆర్డీవో వెంకటేశ్వర్లు మున్సిపల్ కమీషనర్ నరసింహా రెడ్డి, ఆర్అండ్ బి,పీఆర్,అగ్రికల్చర్‌మార్కెటింగ్,హౌసింగ్, మోడల్ టౌన్‌కన్సల్టెన్సీ ప్రతినిధులు, ఎపిఎం ఎస్ఐడిసి ఎస్.ఈ. ఈఈలు, పాడా అధికారులు, రెవెన్యూ, ఇంజనీరింగ్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## దసరా విజయవంతానికి సహకరించిన అందరికీ ధన్యవాదాలు

### అంకాలమ్మ దేవస్థానం చైర్మన్ తిరుమల శెట్టి ప్రసాద్



**పులివెందుల మేజర్ న్యూస్ :** పులివెందుల నడిబొడ్డున వెలసినటు వంటి శ్రీ అంతాలమ్మ దేవస్థానం నందు జరిగినటువంటి దేవి శరన్నవ రాత్రులు వేడుకల విజయవంతానికి కృషిచేసిన ప్రతి ఒక్కరికి దేవస్థానం, ఎండోమెంట్ అధికారుల తరఫున చైర్మన్ తిరుమల శెట్టి నాగేంద్రప్రసాద్ధన్యవాదాలు తెలియజేశారు ఈ సం దర్భంగా వారు మాట్లాడుతూ తొమ్మిది రోజుల పాటు దేవి శరన్నవరాత్రుల వేడుకలు రోజుకొక అలంకారంతో అమ్మవారు భక్తులకుదర్శనంఇవ్వగా ప్రతిరోజు భక్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారి కృపను పొందడం జరిగిందని అదేవిధంగా ఆలయం లో అమ్మవారికి విశేష పూజలను నిర్వహిస్తూ ప్రత్యేక అలంకరణకు ఎంతో కృషిచేసిన ఆలయ ప్రధాన అర్చకులు సురేష్ కుమార్ బాబు, మరియు కర్ణాటక రాష్ట్ర పురోహితులు మొదలుకొని విజయదశమి విజయవంతంలో పాలుపంచుకున్నటువంటి ఆలయ కమిటీ సభ్యులకు దేవాదాయ శాఖ అధికారులకు ప్రజలకు పత్రిక సోదరులకు పోలీస్ సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## కడప పట్టణంలో తేజ టైల్స్ ,శానిటరీ షోరూం గొప్ప ప్రారంభం

**కడప సిటీ మేజర్ న్యూస్ :** కడప పట్టణం మద్రాస్ రోడ్డు నందు తేజ టైల్స్ శానిటరీ షోరూంను సంస్థ అధినేతలు కావలి రఘుతేజ, కావలి విశ్వతేజలు, బుధవారం పూజా కార్యక్రమాలతో ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇండియాలో అతిపెద్ద కంపెనీలు అయిన కజారియ, క్యుటోన్, జాగ్వర్, ఎం వై కె లాటిక్రాట్, ఎలిక చిమ్నేస్, కెరోవిట్, ఐబిస్ మొదలగు ప్రసిద్ధ కంపెనీలకు సంబంధించిన టైల్స్ శానిటరీవేర్ అందుబాటులోకి తెచ్చామన్నారు. ఫుల్ బాడీ టైల్స్, జివిటి ,పిజివిటి స్లాబ్స్, డబుల్ ఛార్జర్, సానిటరీ వేర్ ,విదేశాల నుండి డిజైనర్ టైల్స్ మా ప్రత్యేకత అని తెలిపారు. ప్రతి ఒక్కరికీ అందుబాటులో గల అన్ని రకములైన టైల్స్, శానిటరీస్ తమ వద్ద ఉన్నాయని పేర్కొన్నారు. ఉమ్మడి కడప జిల్లా వ్యాప్త ంగా పార్టీలకు అతీతంగా రాజకీయ మరియు వ్యాపార ప్రముఖులు, బంధుమిత్రులు హాజరై, తమ వ్యాపారం అభివృద్ధి చెందాలని ఆశీర్వదించడం చాలా అనందకరం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు గడికోట మోహన్ రెడ్డి, నంద్యాల వరదరాజుల రెడ్డి, మానవత సంస్థ వ్యవస్థాపకులు రామచంద్రా రెడ్డి, ప్రముఖ విద్యావేత్త కందుల చంద్ర ఓబుల్ రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ విశ్వనాథ్ రెడ్డి, వేంపల్లి జెడ్పీటీసీ రవి కుమార్ రెడ్డి, రాష్ట్ర ఏఐసీసీ డైరెక్టర్ కల్లూరు చంద్ర ఓబుల్ రెడ్డి, టీడీపీ నాయకులు బాలిసెట్టి హరిప్రసాద్, శంకర్ రెడ్డి, ఎస్ ఆర్ ఎస్ డయాగ్నొస్టిక్ అధినేత డాక్టర్ వంశీ క్రిష్ణ, జనసెన నాయకులు సుంకర శ్రీనివాసులు, మదరాసు వెంకటేశ్వర్లు, సామాజిక వేత్త పట్టుపోగుల పవన్, వ్యాపారవేత్త అమరప్ప, పులివెందుల వైఎస్సార్సీపీ యువనాయకులు కావలి క్రిష్ణ తేజ, పాలెం వంశీ, ఉద్యోగ సంఘం నాయకులు మస్తాన్ రాయలు, బలిజ సంఘం నాయకులు దాసరి శివ ప్రసాద్, సమతం రాము, కొమ్మినేని సుధీర్ పాల్గొన్నారు.



## సూర్య పాఠకులకు విజ్ఞప్తి

సూర్య పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నేటి దినపత్రిక సూర్యలో ప్రచురితమయ్యే కథనాలు, వార్తలు మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మేము వార్తలను మరింత ఆసక్తికరంగా తీర్చిదిద్దడానికి వీలవుతుంది.

9885404140 ఫోన్ నెంబర్‌కు ప్రతి రోజూ ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగప డుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే...

ప్రజా స్పందన, నేటి దినపత్రిక సూర్య

వైఎస్ఆర్ కడప, అన్నమయ్య జిల్లాలు
8074010854,9885404140
చిత్తూరు, తిరుపతి జిల్లాలు
7672042522
ఈ నెంబర్లకు సంప్రదించండి

## సహకరించిన సభ్యులందరికీ కృతజ్ఞతలు

### ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు కొత్త రవి కుమార్



**పులివెందుల రూరల్ మేజర్ న్యూస్ :** విజయదశమి దేవి శరన్నవరాత్రులను పురస్కరించుకొని ఆర్యవైశ్య ఆరాధ్య దేవత వాసవి అమ్మవారి ఆలయంలో నిర్వహి ంచిన విజయదశమి వేడుకలను సహకరించిన ప్రతి ఒక్కరికి ఆర్య వైశ్య సంఘం తరఫున ప్రత్యేక ధన్య వాదాలు అధ్యక్షుడు కొత్త రవికుమార్ తెలియజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్యవైశ్య ఆరాధ్య దేవత వాసవికన్యకాపరమేశ్వరిదేవికి తొమ్మిది రోజులపాటు నిర్వహించి నటువంటి విశేష పూజలు అలం కారాలు విజయ వంతంగా నిర్వహిం చగా అదే విధంగా విజయదశమి రోజున అమ్మవారికి శోభాయయాత్రపట్టణపరిధిలోఅంగరంగ వైభవంగా నిర్వహించిన జరిగిందని, మొత్తం మీద విజయదశమి వేడుకలు దిగ్విజయంగా ముగియడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.

# వైభవంగా ముగిసిన శ్రీచౌడేశ్వరిదేవి దసరా ఉత్సవాలు



– అన్నదాన కార్యక్రమం,ఆకట్టుకున్న నృత్య ప్రదర్శనలు

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** పట్టణంలోని నీరుగట్టు వారిపల్లెలో వెలసిన శ్రీచౌడేశ్వరి దేవి ఆలయంలో శర న్నవరాత్రి వేడుకలు అత్యంత వైభవంగా ముగి శాయి. చివరి రోజైన మంగళవారం అమ్మవారు రాజ రాజేశ్వరి అలంకారంలో భక్తులకు దర్శన మిచ్చారు. అదేవిధంగా భక్తులకు పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.పదవ తరగతి, ఇంటర్మీ డియట్ ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన తొగటవీర క్షత్రియ విద్యార్థులకు చౌడేశ్వరి దేవి ట్రస్ట్ తరపున స్కాలర్షిప్ అంద జేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు,ఆలయ గౌరవ ఉపాధ్యక్షులు శ్రీరామ్ చినబాబు మాట్లాడుతూ తొగటవీర క్షత్రియులు ఆరాధ్య దైవమైన శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయంలో దసరా ఉత్సవాలను విజయ వంతంగా నిర్వహిం చడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. పార్టీల కతీతంగా చౌడేశ్వరి ఆలయంలో నవరాత్రి ఉత్సవాలకు తోటవీర క్షత్రియ పెద్దలు కలిసిరావడం శుభ పరిణామమన్నారు.చౌడేశ్వరి అమ్మవారి ట్రస్ట్ ద్వారా భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుడతామన్నారు. ఆలయ కమిటీ అధ్యక్షులు ఉప్పు రామచంద్ర మాట్లాడుతూ పదిరోజులు పాటు ఆలయంలో జరిగే శరన్నవరాత్రి మహోత్సవ వేడుకల్లో పుర ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మ వారి కృపాకటాక్షానికి పాత్రులు కావాలని కోరారు. అనంతరంఆలయకమిటీఅధ్యక్షులు ఉప్పు రామ చంద్ర 27వ వార్షికోత్సవ వేడు కల్లో భాగంగా ఆల యంనందు10రోజుల పాటు దసరా ఉత్సవాలను బ్రహ్మాండంగా నిర్వహిం చడం జరిగిందన్నారు.ఈ వేడుకల్లో భాగంగా ప్రతిరోజు ఉదయం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో దాతల సహకారంతో ఆల యానికి వచ్చిన భక్తులకు అల్పా హారం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దసరా ఉత్సవాల్లో చివరి రోజైన మంగళవారం పెద్దఎత్తున అమ్మవారి దర్శనం కోసంభక్తులుతరలివచ్చారు. దీంతో ఆలయ ప్రాం గణం కిక్కిరిసి పండుగ శోభను సంతరించు కుంది. కార్యక్రమంలో ఆలయ కమిటీ కార్యదర్శి ప్రభాకర్, కోశాధికారిరామిశెట్టి లోకేష్,గౌరవ అధ్య క్షులుమో డెంవెంకట్రమణ,గౌరవఉపాధ్యక్షులు మోడెం సిద్ధప్ప, రామిశెట్టి నీలకంఠ కె.వి.నాగరాజు, టి.లక్ష్మీ నారా యణ,లక్ష్మీ ప్రింటర్స్ వెంకట్రమణ, పెదబాబు, నార్న వరం వెంకటేష్,ఉప్పు శ్రీనివాసులు, పురాణం చంద్ర శేఖర్,మాజీకౌన్సిలర్ఆంజనేయులు, తొగట కార్పొరే షన్‌డైరెక్టర్‌శీలంరమణమ్మరమేష్, మాజీకో శాధి కారి కమలామఠ్రికృష్ణ,వేల్పులశ్రీధర్,బండిపవన్ కుమార్, బీజేపీ వెంకటేష్, కౌన్సిలర్లు ఎం.వి. రమణ,స్వామి శెట్టిశివయ్యతోపాటుపెద్దఎత్తునభక్తులు పాల్గొన్నారు.

# 29న తిరుపతిలో రాష్ట్ర రెడ్డి సంఘం 5వ వార్షికోత్సవం

– రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి



**దువ్వూరు, మేజర్ న్యూస్ :** తిరుపతి పట్టణంలోని రెడ్డి భవనంలో ఈ నెల 29 వ తేదీన ఆంధ్రప్రదేశ్ రెడ్డి సం ఘం ఐదోవ వార్షికోత్సవం నిర్వహి స్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నారుపల్లె జగన్మోహన్ రెడ్డి తెలిపారు. బుధవారం ఆయనమాట్లాడుతూ సంఘం ఏర్పాటు అయినప్పటి నుండి రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నో కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందన్నారు. ముఖ్య ంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి 70లక్షల మంది రెడ్ల ఐక్యత కోసం రాజకీయా లకు అతీతంగా దాదాపు అన్ని ప్రాం తాలలో రెడ్ల ఐక్యత సభలు, గ్రామ స్థాయిలో రెడ్ల ఐక్య చైతన్య యాత్రలు నిర్వహించడం జరిగింది. ఈ యాత్ర రెడ్లలో ఐక్యత వచ్చే వరకు నిరంత రాయంగా కొనసాగుతుందని ఆయన వివరించారు. రెడ్ల హక్కుల సాధన లో భాగంగా విద్య, ఉద్యోగా లలో ఈ డబ్ల్యు ఎస్ రిజర్వేషన్లు కల్పించాలని, రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, రెడ్లలో కూడా ఆర్థికంగా వెనుకబడిన మహిళందరికీ ఆర్థిక సహాయం ఇవ్వా లని, రైతులకు వ్యవసాయ పనిముట్లు ఇవ్వాలని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటిని సాధించామన్నారు. రెడ్డి సం ఘం ఆధ్వర్యంలో కొంత మంది పేద రెడ్డి విద్యార్థులకు, మహిళలకు సహా యం చేయడం , దాతల సహకారంతో వారికి ఆర్థిక సహకారంఅందించడం జరిగింద న్నారు.రెడ్ల అభివృద్ధికి, ఐక్యతకు రాజ కీయాలకు అతీతంగా ఆంధ్ర ప్రదేశ్ రెడ్డి సంఘం ముందుకు పోతూ ఆంధ్ర ప్రదేశ్ రెడ్డి సంఘం దిగ్విజయంగా నాలుగు సంవత్సరాలు పూర్తి చేసుకోని ఐదోవ సంవత్స రంలోకిఅడుగు పెడు తున్న సంద ర్భంగా. పేద, మధ్య తరగతి రెడ్ల కోసం ఏర్పాటు చేసిన ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంఘం నాలుగు సంవత్సరాల కాలంలో ఎన్నో ఒడదుడు కులను, అవమానాలను ఎదుర్కొని నేడు అభివృద్ధి చెంది వేలాది మంది రెడ్లకు మేమున్నాం అనే భరోసా ఇస్తున్నది. సంఘం అభివృద్ధిలో భాగస్వామ్యం అయిన రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల నాయకులకు , ప్రతినిధులకు, రెడ్డి బంధువులకు వ్యక్తిగతంగా కృతజ్ఞతలు, అభినందనలు. అందరి సహకారంతో భవిష్యత్తులో మరిన్ని పోరాట, సేవ కార్యక్రమాలు నిర్వహి ంచి రెడ్ల ఐక్యతకు, హక్కుల సాధన కోసం కృషి చేస్తామని అన్నారు. కావున జిల్లాలోని రెడ్డి నాయకులు సమావేశానికి హాజరై విజయవంతం చేయాలని జగన్మోహన్ రెడ్డి కోరారు.



# వివాహ వేడుకల్లో పాల్గొన్న దేవసాని ఆదిత్య రెడ్డి

**కలసపాడు మేజర్ న్యూస్ :** కలసపాడు మండలంలోని పెండ్లిమర్రి గ్రామలో జరిగిన ముత్తుముల వారి వివాహ వేడుకల్లో ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి కుమారుడు దేవసాని ,ఆదిత్య రెడ్డి, నూతన వధూవరులైన నీలకంఠ రెడ్డి,లోకేశ్వరి ని ఆశీర్వదించుటకు కలసపాడు మండల జడ్పిటిసి అంకన్న గారి గురువిరెడ్డి మరియు జెఎస్సి మండల కన్వీనర్ చిత్తా,రాజశేఖర్ రెడ్డి ఎంపీపీలు,బోధన బోయిన నిర్మల నారాయణ,మరియు రాజుపాలెం సర్పంచ్ సుధా ,రామకృష్ణారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు సగిలి, సుదర్శన్,భాస్కర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఢిల్లీ దర్బార్ ఫ్యామిలీ రెస్టారెంట్ ప్రారంభం

– ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే నవాజ్ బాషా



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా, మదనపల్లె పట్టణంలోని అవెన్యూ రోడ్డు క్రాస్, ఎంఎస్ఆర్ థియేటర్ సమీపంలో బుధవారం ఢిల్లీ దర్బార్ ఫ్యామిలీ రెస్టారెంట్ ఏ/సిని మదనపల్లి ఎమ్మెల్యే నవాజ్ బాషా ముఖ్య అతిథిగా హాజరై అట్టహాసంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏఆర్ మొబైల్స్ స్థాపించి నాణ్యమైన సేవలను అందించి డివిజన్ ప్రజల ఆదరాభిమానాలను చూరగొన్న మున్సిపల్ వైస్ చైర్మన్ నూర్ అజామ్ అదే స్ఫూర్తితో రెస్టారెంట్ రంగంలోకి అడుగుపెట్టడం శుభపరిణామన్నారు.ఢిల్లీ దర్బార్ రెస్టారెంట్ నందు అధునాతన సౌకర్యాలతో క్యాబిన్లు ఏర్పాటు చేశారని,వంటకాలు రుచికరంగా నాణ్యంగా ఉన్నాయని కితాబునిచ్చారు.నూర్ అజామ్ వ్యాపార రంగంలో దినదినాభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు.అనంతరం ఏపీ ఎండీసీ చైర్మన్ షమీం అస్లాం మాట్లాడుతూ ఢిల్లీ దర్బార్ ఫ్యామిలీ రెస్టారెంట్ నందు బిర్యానీతోపాటు చికెన్, మటన్, ఫిష్ వంటకాలు అద్భుతంగా ఉన్నాయన్నారు.మాంసాహార ప్రియులు ఈరుచులనుఆస్వాదించాల్సిందేన న్నారు. అనంతరం ప్రోపరేటర్ నూర్ అజామ్ మాట్లాడుతూ ముఖ్యంగా మా రెస్టారెంట్ నందు మటన్,చికెన్,ఫిష్ లతో అనేక రకాల వంటకాలు భోజన ప్రియులకు అందుబాటులో ఉంటాయన్నారు. సరసమైన ధరలకే వీటిని అందించడం మా ప్రత్యేకత అన్నారు.మరీ ముఖ్యంగా ప్రారంభ ఆఫర్ కింద రెండు బిర్యానీలు కొన్న వారికి ఒక బిర్యానీ,రెండు షవర్మా కొన్నవారికి ఒక బిర్యానీ ఉచితంగా అందిస్తా మన్నారు.అదేవిధంగా ఒక బిర్యానీ కొన్న వారికి స్వీట్ బాక్స్,బీబీక్యూ చికెన్ కొన్న వారికి ఒక సాఫ్ట్ డ్రింక్ ఉచితంగా అందజేస్తామన్నారు.ఈ అవకాశం కొద్ది రోజులు మాత్రమే ఉంటుందని, పట్టణ ప్రజలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకో వాలన్నారు. మొబైల్ రంగంలో మమ్మల్ని ఆదరించి నట్లే మా రెస్టారెంటుకు విచ్చేసి ఆదరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.మా ఆహ్వానాన్ని మన్నించి రెస్టారెంట్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఎమ్మెల్యే,ఏపీఎండిసి చైర్మన్,కౌన్సిలర్లు ఇతర ప్రముఖులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామన్నారు.ఈ కార్యక్ర మంలో పీకేఎం యుడా వైస్ చైర్మన్ ఎం.బాబర్, బీఎస్ఏ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ ఫయాజ్, కౌన్సి లర్లు బిఏ ఖాజా,ఎస్.వి.రమణ,వెంకట శివారెడ్డి,పాల్ చంద్రశేఖర్,రామిశెట్టి శివయ్య, శ్రీనివాసులు, రేణుకమ్మ,కో–ఆప్షన్ సభ్యురాలు శారదా రెడ్డి, షఫీ,రెస్టారెంట్ సిబ్బంది పాల్గొన్నారు.

# 2024లో మళ్లీ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం గెలుపు...



**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ :** ఈనెల 28వ తేదీన వైయస్ఆర్సీపీ పార్టీ చేపట్టినటువంటి బస్సు యాత్ర ప్రొద్దుటూరు లో ఎమ్మెల్యే రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో దళితులము గిరిజనులము పెద్ద ఎత్తున వచ్చి ప్రొద్దుటూరు లోని ఎమ్మెల్యే ఆధ్వర్యంలో రాష్ట్ర చరిత్రలోనే కని విని ఎరగని రీతిలో బస్సుయాత్ర విజయవంతం చేస్తాం, ఎమ్మెల్యే సత్తా ఏమిటో చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్‌కి చూపిస్తాం, రాష్ట్రవ్యాప్తంగా కూడా ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీల ప్రజలము బస్సు యాత్ర విజయవంతం చేస్తాం, చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో దళిత గిరిజను లకు అసైన్మెంట్ కమిటీ అనేది వేయకుండా దళితులకు తీవ్ర అన్యాయం చేశాడు, దత్తపుత్రుడై నటువంటి జనసేన పార్టీ పవన్ కళ్యాణ్ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజలకు ఫలానా చేస్తాను అని ఎక్కడా కూడా చెప్పిన సందర్భం లేదు, పవన్ కళ్యాణ్ కు ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ప్రజలంటే చిన్న చూపు, పవన్ కళ్యాణ్ కి అగ్రకుల కులస్తులు మాత్రమే ఆయనకు నచ్చుతారు, బడుగు బలహీన వర్గాల నాయకులు చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ నచ్చరు, ఇంగ్లీష్ మీడియం ను ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజల కోసం ముఖ్యమంత్రి ఎంతో ప్రతిష్టాత్మకంగా బడుగు బలహీన వర్గాలను పైకి తీసుకురావాలి అని చదువు అనేది ప్రతి పేదవానికి దక్కాలి అని నాడు నేడు కింద ఆంధ్రప్రదేశ్ లోని స్కూల్ అని రూపు రేకలు మార్చి ఇంగ్లీష్ మీడియం ను ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజలకు తీసుకొని వస్తే ఆ చదువు పేదలకు దక్కకోకుండా ఎన్నో కుట్రలు కుతంత్రాలు చేయాలని పవన్ కళ్యాణ్ చంద్రబాబు నాయుడు నేటికీ అడ్డు తగులుతున్నారు, ఆంధ్రప్రదేశ్లోని ప్రజలందరూ కూడా జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజలకు సంక్షేమ పథకాలు అనేది చాలా బాగా చేస్తున్నాడు అందువలన ఆయన 2024లో తప్పకుండా ముఖ్యమంత్రి అవుతారు, ఈ రాష్ట్రంలో చంద్రబాబు నాయుడును జనసేన పార్టీ పవన్ కళ్యాణ్ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజలకు బద్ధ శత్రువులని ఈ రెండు పార్టీలను తరిమికొట్టాలని పేర్కొన్నారు.

# గరుడ వాహనంపై విహరించిన మహాలక్ష్మి సమేత మోక్ష నారాయణస్వామి

రామాపురం పుణ్య క్షేత్రంలో ప్రత్యేక పూజలు..



**కమలాపురం మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని రామాపురం పుణ్యక్షేత్రంలో వెలిసి ఉన్న మహాలక్ష్మి సమేత మోక్ష నారాయణ స్వామి వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు జరిగాయి బుధవారం ఏకాదశి వేడుకలను ఈ ఆలయంలో ఘనంగా నిర్వహించారుస్వామివారికికాశీభట్లసాయినాథ్‌శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక ంగా అభిషేకాలు కళ్యాణం నిర్వహించారు సాయంత్రం శ్రీ మహాలక్ష్మి సమేతమోక్షనారాయణస్వామిగరుడ వాహనంపై విహరించారు ఈ పూజా కార్యక్రమంలో పెద్ద ఎత్తున ఆయా గ్రామాల నుంచి భక్తులు పాల్గొన్నారు

